


# జిల్లాలో 75.15 శాతం ఇంటింటి సర్వే పూర్తి

8వ పేజీలో...

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 23, నవంబర్ 2024 | 16 పేజీలు






# భద్రాద్రి ఎమ్మెల్యే తెల్లంకు.. ఊరట

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుకు శుక్రవారం హై కోర్టు డివిజన్ బెంచ్ ధర్మాసనం తీర్పుతో ఊరట లభించింది...! గుండెలపై గుది బండ దిగినట్లు అయ్యింది...! డా.తెల్లం వెంకట్రావు అనుచరుల ఆనందోత్సాహాలు ఆకాశాన్నంటాయి...! వివరాలలోకి వెళితే ... భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బీ-ఫామ్‌పై గెలిచిన డా.తెల్లం వెంకట్రావు ఆ పార్టీ అధికారంలోకి రాకపోవడం, భద్రాద్రి అభివృద్ధి దృష్ట్యా అనుచరుల అభిప్రాయం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని వివరిస్తూ తన రాజకీయ గురువు అయిన రాష్ట్రష రెవెన్యూ శాఖ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా తన అనుచర గణంతో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ బీ-ఫామ్‌పై గెలిచిన మరికొంత ఎమ్మెల్యేలు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ పార్టీకు చెందిన ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రధాన న్యాయస్థానం ఆశ్రయించి అనర్హత వేటు వేయాలని పిటీషన్ దాఖలు చేశారు.

వివరాలు 2లో..

- హైకోర్టు తీర్పుతో ఉపశమనం
- డా.తెల్లం అనుచరుల్లో వెల్లువెత్తిన హర్షాతిరేకాలు
- విస్మయానికి గురైన బీఆర్ఎస్ పార్టీ నేతలు



# భట్టి ఇలాఖాలో పెరిగిన రైతు ఆత్మహత్యలు

- మూసీ మురికిలా కంపు కొడుతున్న రేవంత్ నోరు
- ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి
- కాంగ్రెస్‌కి ఏజెంట్‌లుగా మారిన పోలీస్‌లు
- అక్రమ అరెస్టులతో బీఆర్ఎస్ శ్రేణులు భయపడరు
- ప్రొద్దుటూరు, లచ్చగూడెం గ్రామాలో పలు కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ బృందం

చింతకాని నవంబర్ 22 ప్రభాతవార్త..
సోలార్ విద్యుత్ కుంభకోణంలో గౌతం అదానీ దగ్గర 100 కోట్లు తెచ్చుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. చింతకాని మండల పరిధిలోని ప్రొద్దుటూరు,

2వ పేజీలో...


# మన్యంలో అలజడి

## నిశబ్ధం మాటున నిస్తేజం

- ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరు గిరిజనులను హత్య చేసిన మావోయిస్టులు
- హత్యకు గురైన వారిలో పంచాయతీ కార్యదర్శి ఒకరు
- వాజేడు మండలంలో కలకలం రేపిన జంట హత్యలు
- అప్రమత్తమైన పోలీసు బలగాలు
- ఉనికి చాటుకునేందుకే ఆదివాసీలపై హత్యలు
- ఉయికా రమేష్, అర్జున్‌లు పోలీసు ఇన్‌ఫార్మర్‌లు కాదు
- ములుగు జిల్లా ఎస్పీ శబరీష్

**చర్ల, ప్రభాతవార్త :** గత కొంతకాలంగా ప్రశాంతంగా ఉన్న మన్యం ప్రాంతంలో మరోసారి అలజడి రేగింది. తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో పెనుగోలు కాలనీకు చెంది న ఇద్దరు గిరిజనులను మావోయిస్టులు గొడ్డలితో అతి కిరాతకంగా హత్య చేశారు. ఘటన ప్రాంతంలో వెంకటాపురం -వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరిట వేరువేరుగా లేఖలు విడుదలు చేశారు. పోలీసు ఇన్‌ఫార్మర్‌లుగా వ్యవహరి స్తున్నందు వల్లనే ఉయికా రమేష్, ఉయి కా అర్జున్‌లను హత్య చేశామని లేఖలో పేర్కొన్నారు. గురువారం అర్ధరాత్రి మండల కేంద్రంలో ఒకే కుటుంబానికి చెందిన బంధువులను హత్య చేయడంతో మన్యం ప్రాంతం మరోసారి ఉలికిపాటుకు గురైంది.

2వ పేజీలో...



# డిసెంబర్ నాటికి బ్యాంబో క్లస్టర్ ఉత్పత్తులు ప్రారంభం

- ఉపాధి హామీ ద్వారా నాణ్యమైన బ్యాంబో నర్సరీ ప్రారంభం
- త్వరలోనే టూరిజం హబ్‌గా మారునున్న కనకగిరిగుట్టలు
- కలెక్టర్ జితేష్ వి పాటిల్

చంద్రుగొండ ప్రభాతవార్త
సంవత్సరం డిసెంబర్ చివరి నాటికి బెండలపాడు బ్యాంబో క్లస్టర్ కంపెనీ (వెదురు) ఉత్పత్తులను ప్రారంభం చేసుకోబోతున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బెండలపాడు గ్రామంలో గ్రామంలో ఏర్పాటు చేసిన బ్యాంబో క్లస్టర్ కంపెనీని జిల్లా కలెక్టర్ సందర్శించారు.



8వ పేజీలో...

# భద్రాద్రి ఎమ్మెల్యే డా.తెల్లంకు ఊరట

(మొదటి పేజీ తరువాయి..)


దీంతో విచారించిన సింగిల్ బెంచ్ ధర్మాసనం అసెంబ్లీ స్పీకర్ కార్యదర్శికు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి సభ్యత్వాన్ని రద్దు చేయాలని, నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోకపోతే సుమోటోగా తీసుకుంటామని గడువు విధించింది. హై కోర్టు తీర్పుతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సందిగ్ధంలో పడ్డారు. ఒక్కసారిగా సదరు నియోజకవర్గాల్లో ఎన్నికల వాతావరణం తలపించింది. గడువు సమీపిస్తున్న దృష్ట్యా సదరు ఎమ్మెల్యేలు గందరగోళానికి గురయ్యారు. నియోజకవర్గాల్లో తుది తీర్పు ఏమని వస్తుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**-డివిజన్ బెంచ్ ధర్మాసనం తీర్పుతో ఉపశమనం**

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి సభ్యత్వాన్ని రద్దు చేయాలని, నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోకపోతే సుమోటోగా తీసుకుంటామని సింగిల్ బెంచ్ ధర్మాసనం గడువు విధించడం పట్ల అసెంబ్లీ స్పీకర్ కార్యదర్శి, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల తరుపున పలువురు న్యాయవాదులు సవాళ్ళు విసురుతూ డివిజన్ బెంచ్ ధర్మాసనం వద్ద పిటీషన్ దాఖలు చేశారు. దీంతో శుక్రవారం వాద ప్రతివాదనలు విన్న డివిజన్ బెంచ్ ధర్మాసనం సింగిల్ బెంచ్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును కొట్టి వేసింది. స్పీకర్ నిర్ణయమే తుది నిర్ణయమని, ఈ విషయంలో స్పీకర్‌కు ఎటువంటి సమయం కేటాయింపు లేదని, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం 10వ షెడ్యూల్ ప్రకారం అసెంబ్లీ ఐదేళ్ళ గడువును దృష్టిలో పెట్టుకుని అసెంబ్లీ స్పీకర్ తుది నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేసింది. దీంతో ఒక్కసారిగా భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం అనుచరుల్లో హర్షాతికేరాలు వెల్లువెత్తాయి.

**-విస్మయానికి గురైన బీఆర్ఎస్ పార్టీ నేతలు**

మొదట సింగిల్ బెంచ్ ధర్మాసనం తీర్పుతో భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉప ఎన్నిక లాంఛనమే అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఉప ఎన్నికలు వస్తే బరిలో బీఆర్ఎస్ తరుపున ఆ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా



కాంతారావు బరిలో నిలుచునేందుకు కసరత్తులను సైతం చేశారు. నియోజకవర్గంలోని ఆ పార్టీ మండల కమిటీలను రద్దు చేసి నూతనంగా కన్వీనర్, కో.కన్వీనర్‌లను నియమించారు. నాటి నుంచి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించడం, మారుమూల గ్రామాలకు వెళ్ళి కార్యకర్తలను పలకరించడం వంటి కార్యక్రమాలను చేపట్టారు. అదేవిధంగా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్‌గా వ్యవహరించిన ఆ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ తాత మధు సైతం పర్యటించారు. కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నూరిపోశారు. దీంతో బీఆర్ఎస్‌లోని ఒక వర్గం ఉప ఎన్నిక వస్తే ఎలాగైనా రేగా కాంతారావును గెలిపించుకునేందుకు పలువురు నేతలతో మంతనాలు సైతం జరిపినట్లు సమాచారం. కాగా శుక్రవారం వెలువడిన డివిజన్ బెంచ్ ధర్మాసనం తీర్పుతో ఒక్కసారిగా విస్మయానికి గురయ్యారు. పెట్టుకున్న ఆశలన్ని అడియాశలుగా మారాయని కలత చెందారు. ఏది ఏమైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయ బాహుట ఎగురవేసేందుకు కసరత్తులు చేసేందుకు ముమ్మర ప్రయత్నాలకు శ్రీకారం చుడుతున్నారు.

ఏది ఏమైనా భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు జరుగుతాయని ఊహాగానాలు వినిపించినా డా.తెల్లం వెంకట్రావు మాత్రం తిరిగి నేను గెలుస్తాయని, రాష్ట్ర మంత్రులు,నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు నాకు మిండుగానే ఉన్నాయని పేర్కొన్నారు. సింగిల్‌బెంచ్ ధర్మాసనం అసెంబ్లీ స్పీకర్‌కు అనర్హత వేటు వేయాలని ఆదేశించినా స్పీకర్ తనకు ప్రతికూలంగా నిర్ణయం తీసుకోరని ధీమాను సైతం వ్యక్తం చేశారు. చివరికి శుక్రవారం వెలువడిన తుది తీర్పుతో ఊపిరి పీల్చుకున్నారు. ఇక కార్యకర్తలను సమన్వయం చేసుకుని నూతన జోష్‌తో స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పట్టనున్నట్లు సమాచారం. ఉప ఎన్నికలు జరుగుతాయా … జరగవా అన్న భద్రాచలం నియోజవర్గ ప్రజల ఉత్కంఠకు ఎట్టకేలకు తెర పడింది.

# మన్యంలో అలజడి

వాజేడు మండలం పెనుగోడు గుట్టల్లో నివాసం ఉండే ఉయికా రమేష్, అర్జున్‌లు గతకొంతకాలంగా వాజేడు మండలం కేంద్రంలోని పెనుగోలు కాలనీలో స్థిరనివాసం ఏర్పరుచుకుని జీవిస్తున్నారు. వీరిలో ఉయికా రమేష్ వాజేడు పంచాయతీ కార్యదర్శిగా విధులను నిర్వహిస్తుండగా అర్జున్ వ్యవసాయ కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే వీరు గత కొంతకాలంగా పోలీసు ఇన్‌ఫార్మర్‌లుగా పనిచేస్తున్నారని పలుమార్లు మావోయిస్టులు హెచ్చరించినట్లు తెలిసింది. ఉయికా రమేష్, పోలీసులకు, ఎస్ఐబీకు ఇన్‌ఫార్మర్‌లుగా మారి అటవీ ప్రాంత గ్రామాలైన లంకపల్లి, చెన్నప్ప, పూట్ల, వాయిపేట, శ్యామలదొడ్డి గ్రామాలలో తిరుగుతూ స్నేహితుల ద్వారా మావోయిస్టుల సమాచారం కదలికలు తెలుసుకుని పోలీసులకు సమాచారం ఇచ్చే వాడని, ఉద్యోగం వచ్చిన తరువాత వాజేడు మండల కేంద్రంలో నివాసం ఉంటూ జంతువుల వేట, పశువులు మేపటానికి అని నిత్యం అటవీ ప్రాంతంలో సంచరిస్తూ దళాల కదలికలను కనిపెట్టి సమాచారం చేరవేస్తున్నాడని, ఇతని సమాచారం మేరకు పోలీసులు దళాలపై దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. పెనుగోడు గ్రామస్తులను గుట్టనుంచి కిందకు దింపాలని, పోలీసుల వారి సహకారంతో గ్రామస్తులపై ఒత్తిడి తెస్తున్నారు. పద్దతి మార్చుకోవాలని పలుమార్లు చెప్పినా వినకపోవడంతో హతం చేశామని అన్నారు. అర్జున్ కూడా పశువుల మేత, జంతువుల షికారు పేరుతో నిత్యం అటవీ ప్రాంతంలో సంచరిస్తూ దళాల కదలికలను పసిగట్టి పోలీసులకు చేరవేస్తున్నాడని, పద్దతి మార్చుకోవాలని పలుమార్లు చెప్పినా వినకపోవడంతో హతమార్చామని లేఖలో పేర్కొన్నారు. అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా సాయుధ మావోయిస్టులు రెండు బృందాలుగా విడిపోయి ఇండ్లలో చొరబడి హత్య చేశారు. తలుపులకు గడియ పెట్టి నిద్రిస్తు న్న అర్జున్‌ను తలుపులు బద్దలు కొట్టి ఈడ్చుకొచ్చి గొడలితో, కత్తులతో దాడి చేయడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. రమేష్‌ను సైతం గొడ్డలితో నరికి వెళ్ళిపోగా కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుండగా కుటుంబసభ్యులు గమనించి 108 సహాయంతో ఏటూరునాగారం వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు.

**-నాలుగు దశాబ్ధాల్లో మూడు హత్యాఘటనలు**





గత నాలుగు దశాబ్ధాల కాలంలో వాజేడు మండలంలో మూడు హత్యా సంఘటనలు జరిగాయి. 1987లో మండల కేంద్రంలో ఉత్తరాది సీతాపతిరాజు అనే రైతును ఇంటివద్దనే కాల్చి చంపారు. మరికొంత కాలానికి వాజేడులో నూతనంగా పోలీసు స్టేషన్ ఏర్పాటు చేశారు. దానిపై దాడి చేయగా ఇద్దరు కానిస్టేబుళ్ళకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం 2007లో దూళాపురం వద్ద దంతులూరి తిరుపతిరాజు తన పొలంలో ట్రాక్టర్ సహాయంతో దుక్కి దున్నుతుండగా పట్టపగలే కాల్చి చంపారు. కాగా కొన్నేళ్ల తరువాత మండల కేంద్రంలో ఇద్దరు ఆదివాసీలను చంపి పోలీసులకు సవాల్ విసిరారు. ఎన్నో యేండ్ల తరువాత వాజేడు మండలంలో మావోయిస్టులు హల్‌చల్ చేయడంతో అలజడి రేగింది. దీంతో పోలీసు కొరియర్లలలో, అధికార పార్టీ నాయకుల్లో, టార్గెట్ నేతల్లో ఆందోళన నెలకొంది.

**-ఉనికి చాటుకునేందుకే ఆదివాసీలపై హత్యలు**

**-ఉయికా రమేష్, అర్జున్‌లు పోలీసు ఇన్‌ఫార్మర్‌లు కాదు**

తెలంగాణ ప్రాంతంలో ఉనికి కోల్పోయిన మావోయిస్టులు ఉనికి చాటుకునేందుకే హత్యలకు పాల్పడ్డారని ఉయికా రమేష్, అర్జున్‌లు పోలీసు ఇన్‌ఫార్మర్‌లు కాదని, ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్ శుక్రవారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో మావోయిస్టులు పనిచేస్తున్నారని ములుగు జిల్లా సరిహద్దుగా ఉన్న కరిగుట్ట అటవీ ప్రాంతాన్ని గెరిల్లా బేస్‌గా మార్చే ప్రయత్నంలో భాగంగానే వరుస అఘాయిత్యాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. పెనుగోలు గ్రామంలో వసతులు లేకున్నా అటవీ మార్గంలో రోజుకు 18 కిలోమీటర్ల నడిచి పట్టుదలతో చదివి పంచాయతీ కార్యదర్శిగా ఎన్నికై విధులు నిర్వహిస్తున్న యువ ఆదివాసీ విద్యావంతుడైన ఉయికా రమేష్ మావోయిస్టు పార్టీకు సహకరించడం లేదని, అటవీ ఉత్పత్తుల శాఖ మీద ఆధారపడి జీవనం సాగించే ఉయికా అర్జున్‌ను పార్టీలో చేరమని ఒత్తిడికి గురిచేయగా .. తమ స్వగ్రామం వదిలి కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరిద్దరిని గత కొంతకాలంగా మావోయిస్టులు వేధిస్తున్నారని, వారు చెప్పిన విధంగా వినకపోవడంతో ఇన్‌ఫార్మర్ ముద్ర వేసి పదునైన ఆయుధాలతో దాడి చేసి అత్యంత పాశవికంగా హత్య చేశారని ఎస్పీ శబరీష్ అన్నారు. మావోయిస్టులు జరిపిన దాడిలో అనేకమంది మృత్యువాత పడినా సంఘటనలు ఉన్నాయన్నారు. వంట సామాగ్రికి అడవిలోకి వెళ్ళిన జగనాథపురం గ్రామానికి చెందిన ఇల్లందుల యేసు మావోయిస్టులు అందించిన మందుపాతర పేలి దుర్మరణం చెందగా, పేదంగుట్టపై దైవదర్శనం కోసం వెళ్తున్న భక్తురాలు దర్రా సునీత కాలికి మందుపాతర తగలడంతో దివ్యాంగురాలిగా మారిందన్నారు. ఇలా అనేక సంఘటనలు పాల్పడ్డారని అన్నారు. అమాయక ఆదివాసీ ప్రజలకు రోజు విద్యావైద్యం, ప్రభుత్వ ఫలాలను అందకుండా చేస్తూ తమ మాట వినని వారిపై పోలీసు ఇన్‌ఫార్మర్ అనే ముద్రమోపి హత్యలు చేస్తూ గ్రామ సమీప అడవుల్లో మందుపాతరలు అమర్చి ఆదివాసీలు, వారి పెంపుడు జంతువుల ప్రాణాలను బలికొంటూ తద్వారా తమ ఉనికిని చాటుకునే ప్రయత్నాన్ని మావోయిస్టులు దుశ్చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఆదివాసీ ప్రజల హక్కుల రక్షణకై మరింతగా కృషి చేస్తామని, జిల్లా ఎస్పీ శబరీష్ పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

# భట్టి ఇలాఖాలో పెరిగిన రైతు ఆత్మహత్యలు

(మొదటి పేజీ తరువాయి..)

లచ్చగూడెం గ్రామాల్లో ఇటీవల విద్యుత్ షాక్‌తో మరణించిన మృతుల కుటుంబాలను, అక్రమంగా కేసులు బనాయించి అరెస్టు చేసి జైలుకు పంపిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్యను శుక్రవారం బీఆర్ఎస్ బృందంతో కలిసి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ మూసీనది మురికి కంటే రేవంత్ నోరు కంపుకొట్టేలా ఎక్కువైందని... ఏం మాట్లాడుతున్నాడో మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడని ఆయన ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి పదవిలో ఉండి గల్లీ లీడర్ మాట్లాడినట్టు మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు. రాష్ట్రంలో పరిపాలన చేతకాకపోతే దిగిపోవాలని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. కేసీఆర్ దళిత బంధు పథకంలో పైలెట్ ప్రాజెక్టు కింద చింతకాని మండలాలని ఎంపిక చేసి దళితులందరికీ ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షలు రూపాయలు చొప్పున మంజూరు చేసి దళితుల అభ్యున్నతికి పాటుపడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆగిపోయిన దళిత బంధు డబ్బులను కూడా ఇవ్వకపోవడం ఆ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు.

భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ మంత్రి అయ్యుండి విద్యుత్ షాక్ తో రైతన్నలు చనిపోతున్నా కనీసం పట్టించుకోకపోగా బాధితులు కుటుంబానికి న్యాయం చేయాలని అడిగిన బీఆర్ఎస్ శ్రేణులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపటం కాంగ్రెస్ పతనానికి నాంది అని ఆయన అన్నారు. ఇలాంటి అక్రమ కేసులకు టిఆర్ఎస్ శ్రేణులు ఎవరు భయపడరని రాబోయేది కేసీఆర్ పరిపాలనేనని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఏజెంట్లుగా మారిన పోలీసులు చట్టాలను పక్కనపెట్టి కాంగ్రెస్ మూడు రంగుల జెండా కప్పుకొని కార్యకర్తలుగా పని చేయాలి తప్ప పోలీసులుగా వ్యవహరించకూడదని ఆయన హెచ్చరించారు. చట్టాలకు లోబడి డ్యూటీలు చేయకపోతే రాబోయే కాలంలో తగిన మూల్యం చెల్లించుక తప్పదన్నారు. అనంతరం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన బోజోడ్ల ప్రభాకర్ కుటుంబ సభ్యులను ,అదేవిధంగా లచ్చగూడం గ్రామంలో విద్యుత్ షాక్ తో మరణించిన గునె ప్రసాద్ కుటుంబాలను పరామర్శించి వారికి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు గంగుల కమలాకర్ ,పువ్వాడ అజయ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ తాత మధు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ జిల్లా నాయకులు బొమ్మెర రామ్మూర్తి ,బచ్చు విజయకుమార్ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య,నాయకులు గురజాల హనుమంతరావు మంకెన రమేష్ ,బొడ్డు వెంకట రాములు నెల్లూరు రమేష్ , బండి రామారావు,ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు భద్రాచలంకు మంత్రి పొంగులేటి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో శనివారం రాష్ట్ర రెవెన్యూ,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఇందుకు సంబంధిత షెడ్యూల్ వివరాలు అధికారికంగా ఖరారైంది. మంత్రి పొంగులేటి ఉదయం 11 గంటలకు శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకోనున్నారు. అక్కడి నుంచి కరకట్ట నిర్మాణ పనులను పరిశీలించనున్నారు. అదేవిధంగా చర్ల రోడ్డులోని ఏఎంసీ కాలనీలో గల డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పరిశీలించనున్నారు. అనంతరం సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో చర్ల రోడ్డులోని కే.కే ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. సమావేశం అనంతరం ఖమ్మం జిల్లా పర్యటనకు పయనమవ్వనున్నారు.

# పర్ణశాల రోడ్లపై నీటి సమస్యను పరిష్కరించిన తహసిల్దార్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల గ్రామంలో ఉన్న ఆర్ అండ్ బీ రహదారి పక్కన చెరువు నుంచి నీరు లీకేజీ అయ్యి రోడ్లపై చేరడంతో పలువురు యాత్రికులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం పర్ణశాలను సందర్శించిన దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ యాత్రికులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి తాత్కాలికంగా మరమ్మత్తులను చేయించారు. రోడ్డుపై నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టారు. అలాగే సీతమ్మనారచీరల ప్రదేశం వద్దకు వాహనాలు రాకపోకలకు అంతరాయం ఉండడంతో సీసీ రోడ్డు పక్కన సైడ్ బరెమ్స్ (కంకర) వేసేందుకు చర్యలు చేపట్టారు. దుమ్ముగూడెం తహసిల్దార్ తీసుకున్న ఈ చొరవపట్ల పలువురు పర్ణశాల గ్రామస్తులు, యాత్రికులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఇదేం రోడ్డు నిర్మాణం లబోదిబోమంటున్న గ్రామస్తులు

## చెరువు నల్ల మట్టితో రోడ్ల నిర్మాణం నిర్మిస్తున్న గుత్తేదారులు భట్టి విక్రమార్క కు అప్రతిష్ట కలిగించేలా అధికారుల పనితీరు.

*ముదిగొండ, ప్రభాతవార్త, 22.*

మధిర నియోజకవర్గం అభివృద్ధి చేయాలని తెలంగాణలోని మిగతా నియోజకవర్గాల కంటే తన నియోజకవర్గం ఆదర్శంగా ఉండాలని అహర్నిశలు నియోజకవర్గం గురించి అభివృద్ధి గురించి శ్రమించి నియోజకవర్గా అభివృద్ధికి వేలకోట్ల రూపాయలు మంజూరు చేశారు.



అందులోనే భాగంగా ముదిగొండ మండలంలోని సీతారాంపురం గ్రామానికి భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఆ గ్రామ ప్రజలు వర్షాకాలం రోడ్డు లేక పడే ఇబ్బందులను కళ్లారా చూశారు. సీతారాంపురం గ్రామానికి రోడ్డు లేక ఈనాటికి రవాణా సౌకర్యం లేకపోవడం చాలా దురదృష్టకరం అని భావించిన డిప్యూటీ సీఎం తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటగా సీతారాంపురం టు కట్టకూరు రోడ్డు నిర్మాణ పనులకు వెంటనే నిధులను మంజూరు చేశారు.



ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం ఉంటే వచ్చే వాహనాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని తద్వారా గ్రామ ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని అనుకుంటే ఇంతలోనే కాసులకు కక్కుర్తి పడి గుత్తేదారులు మండల అధికారులు పరస్పర సంబంధాలతో ఒకటై రోడ్ల నిర్మాణంలో కనీసం పాటించవలసిన నియమాలను తుంగలో తొక్కి వర్షాకాలంలో చిత్తడి చిత్తడిగా అయ్యే చెరువు నల్ల మట్టిని తీసుకొని వచ్చి కొత్తగా నిర్మాణం చేస్తున్న బీటీ రోడ్డుకు ఉపయోగించడమేమిటని మండల ప్రజలు మరియు సీతారాంపురం గ్రామ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఆ గ్రామ ప్రజల చిరకాల కోరిక ఆ గ్రామానికి రోడ్డు నిర్మాణం. ఈ నిర్మాణంలోనే చెరువు మట్టిని ఉపయోగిస్తే వర్షాకాలం మా పరిస్థితి ఏంటని అసలు ఈ చెరువు మట్టిని ఉపయోగించవచ్చా లేదా అనేది అధికారులకు తెలియదా? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. పట్టపగలు 30 నుండి 40 ట్రాక్టర్లు జెసిబి సహాయంతో తొలకాలు జరుపుతున్న అధికారులు చూసి చూడనట్టు ఉండడానికి గల కారణం ఏమై ఉంటుందో పెద్దగా చెప్పాల్సిన



అవసరం లేదని అన్నారు. ఇదేం పని అని ప్రశ్నిస్తే? ఇది భట్టి విక్రమార్క పని ఈ పనినే ప్రశ్నిస్తున్నావా! అని గుత్తేదారుల బెదిరింపులు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నియోజకవర్గ అభివృద్ధి కోసం రోడ్ల నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేస్తే గుత్తేదారులు అధికారులు ఒకటై నిర్మాణ పనులలో నాసిరకంగా చేస్తుంటే వాటిని చూసిన గ్రామస్తులు ఆ పనులను ప్రశ్నించే ప్రయత్నం చేస్తుండగా గుత్తేదారులు ఇది భట్టి విక్రమార్క పని వీటినే నువ్వు ప్రశ్నిస్తున్నావా మేము చేసే పని ఇదే మీరు ఏం చేసుకుంటారో ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి అని సామాన్యులను బెదిరింపులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవ తీసుకొని తన నియోజకవర్గం అభివృద్ధి కోసం వేల కోట్ల నిధులను మంజూరు చేసి తన నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయడంతో పాటు తమ నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల నాణ్యత కూడా చూడవలసిన అవసరం ఉందని మండల ప్రజలు కోరుతున్నారు

## నేరాలు-దారుణాలు

## పాడి గేదెలు మృతి..



*చింతకాని నవంబర్ 22: ప్రభాత వార్త....*

విద్యుత్ షాక్ గురై రెండు గేదెల మృతి చెందిన సంఘట నమండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామం లో శుక్రవారం చోటు చేసుకుంది కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన బొందుల సత్యనారాయణ తన పాడి గేదెలను మేపేందుకు మున్నేరు పరివాప్రాంతానికి శుక్రవారం ఉదయకాల సమయంలో తోలుకొని వెళ్లడం జరిగిందని నీళ్లు తాగేందుకు మున్నేరు నీళ్లలోకి వెళ్లి రెండు పాడి గేదెలు నీళ్లు తాగుతున్న క్రమంలో రైతులు మోటార్లకు బిగించిన విద్యుత్ వైర్ కు కరెంటు రావడంతో గేదెలు షాక్ గురై అక్కడకక్కడే మృతి చెందడం జరిగిందన్నారు మృతి చెందిన గేదెల విలువ లక్షన్నరకు పైన ఉంటుందని, జీవనాధారమైన గేదెలకు జీవనాధారం కోల్పోయానని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

## మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుదాం



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు కార్మికులందరూ ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధమవ్వాలని ఇఫ్టూ జాతీయ అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ముకుందాపురంలో నిర్వహించిన టీటీడబ్ల్యుయూ మహాసభలో ముందుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్ చేశారు. అనంతరం అమరవీరుల సంతాప సభలో ఎస్,కె మాదార్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. మూడో సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను పెంచి పోషిస్తూ నష్టంకలిగే విధంగా చట్టాలను తీసుకొస్తున్నారని ఆరోపించారు. మత, కుల, సనాతన పేరుతో దాడులు జరుగుతున్నప్పటికీ ఏమీ పట్టనట్టుగా పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. శ్రమ దోపిడికి గురవుతున్న కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్నారని కనీస వేతనాలను అమలు చేయకుండా ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. పోరాడి సాధించుకన్న హక్కులను సవరిస్తూ కార్మికుల గొంతు నొక్కుతున్నారని, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడుదామన్నారు. ఈ కార్యక్రమంలో బి లింగ్యా, దుర్గా ప్రనసాద్, మూతి రాంబాబు, సనప రాంబాబు, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబ, సారయ్య, రంగబాబు, సత్తిబాబు, శ్రీరాములు, స్వరూప, రవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పాలకుల వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై సంఘటి, అసంఘటిరంగ కార్మికులు ఉద్యమాలకు సిద్ధమవ్వాలని అఖిలపక్ష రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సఘాల నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, దేవరకొండ శంకర్, ఎస్‌ఏ నభి, తుపాకుల నాగేశ్వర్‌రావు, మోకాళ్ల రమేశ్ పిలపునిచ్చారు. ఎంతో మంది కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించి వేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేయాలని, సీతారమ ప్రాజెక్టు పాత డిజైన్ ప్రకారం నిర్వహించి ఇల్లెందు నియోజకవర్గానికి నీళ్లందించాలని అన్నారు. సిసిఐ కేంద్రాలను మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు నిరసనగా ఈ నెల 26న నిర్వహించతలపెట్టిన కలెక్టరేట్ ధర్నాను జయద్రపం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బుర్ర వెంకన్న, ఆలేటి కిరణ్, షేక్ యాకూబ్‌షావళి, కె.సారంగపాణి, మల్లెల వెంకటేశ్వర్లు, తాళ్లూరి కృష్ణ, ఉపేందర్, శేషయ్య పాల్గొన్నారు.

## అంతర్రాష్ట చెక్‌పోస్టును పరిశీలించిన ఆర్డీవో



*ఎర్రుపాలెం, నవంబర్ 22, ప్రభాతవార్త:*

ఎర్రుపాలెంలోని అంతర్రాష్ట చెక్‌పోస్టును ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇతర జిల్లాల నుంచి రవాణా అవుతున్న ధాన్యాన్ని అడ్డుకొనేందుకు ఈ చెక్‌పోస్టును ఏర్పాటుచేశామని తెలిపారు. చెక్‌పోస్టు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఇప్పటివరకు మండలంలో 85శాతం పూర్తయిందని తహసీల్దార్ ఆయనకు వివరించారు. మిగిలిన 15శాతాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉషశారదా, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## 17 కేజీల గంజాయిని పట్టుకున్న పోలీసులు

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 22 - ప్రభాతవార్త:*



మండలంలోని ఇల్లందు క్రాస్ రోడ్ సమీపంలోని వనవిహార్ వద్ద నమ్మదగిన సమాచారంతో ఎస్సై జి రమణ రెడ్డి తన సిబ్బంది వెహికల్ చెకింగ్ చేస్తుండగా భద్రాచలం వైపు నుండి కొత్తగూడెం మీదుగా హైదరాబాద్ వెళ్ళుచున్న ముగ్గురు వ్యక్తులు రెండు బైకులపై సుమారు 17 కేజీల గంజాయి పట్టుకుని వస్తుండగా వారిని పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడమైనది. వారి వివరాలు హైదరాబాద్‌కు చెందిన కోట కృపాకం, ఆపిసా నరసింహ, కదిరి శివారెడ్డిలు ఉన్నారు. ఎవరైనా మాదకద్రవ్యాలకి మరియు గంజాయికి బానిసలైన మాకు వెంటనే సమాచారం అందించాలి అని యువత మాదకద్రవ్యాలు అయినటువంటి గంజాయి మరియు మత్తు పదార్థాలు లాంటివి తాగిన ట్రాన్స్పోర్ట్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయి అని చుంచుపల్లి సీఐ శి.వెంకటేశ్వర్లు లక్ష్మీదేవిపల్లి ఎస్సై బి. రమణ రెడ్డి గారు తెలిపారు.

## ప్రపంచ ఆక్యూపంక్చర్ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 22 - ప్రభాతవార్త:*

ఆక్యుపంచర్ తెరపిని కేంద్ర ప్రభుత్వం ఇటీవల గుర్తించిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రపంచ ఆక్యుపంచర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లుఆక్యుపంచర్ తెరపిస్ట్ తెలంగాణ ఆకుపంచర్ ఆక్యుప్రెషర్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ హెచ్‌ఆర్ జి. సుగుణారావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈనెల 24 ఆదివారం హైదరాబాదులోని విశ్వేశ్వరయ్య భవన్లో రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ, గౌరవ అతిథులుగా కే లక్ష్మణ్(ఎంపీ రాజ్యసభ), గణేష్ (ఎమ్మెల్యే కంటోన్మెంట్), డాక్టర్ జయప్రకాష్ నారాయణ లోక్సత్తా పార్టీ ఫౌండర్, వకులాభరణం కృష్ణమోహన్ బీసీ కమిషన్ చైర్మన్, ఫిరోజ్ ఖాన్ కాంగ్రెస్ నాయకులు, కప్పర ప్రసాద్ బిజెపి నాయకులు, బైక్ రైడర్ హారిక మోహన్, ఆత్మీయ అతిథులుగా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన ఆకుపంచర్ వైద్యులు డాక్టర్స్ పి.బి లోహియా, రమణ కపూర్, తాప రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నేలపట్ల సుధీర్, పిఎస్ సాగర్, కోశాధికారి జి.సుభాష్, ప్రముఖ ఆక్యుపంచర్ తెరపిస్టులు రాష్ట్ర నాయకులు త్రివిక్రమ్, సుధాకర్, అనిల్ కుమార్, రవీందర్ సంఘాల, సత్యం, సుధాకర్, అరుంధతి, అనిరుద్ధ లు పాల్గొంటారని తెలిపారు. ఖమ్మం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆక్యూ పంచర్, ఆకు ప్రెషర్ ప్రాక్టీషనర్స్ అధిక సంఖ్యలోపాల్గొని సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## గౌతమ్‌పూర్ లో భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతాలు



*రుద్రంపూర్, నవంబర్ 22 - ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గౌతమ్‌పూర్ గ్రామం నందు గల శ్రీ కనకదుర్గ చంద్రమోళీశ్వర ఆలయంలో కార్తీకమాసం శుక్రవారం సందర్భంగా ఆలయ అర్చకులు అనిల్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు . ఈ వ్రతాలలో దంపతులు అధిక సంఖ్యలో పాల్గొని వ్రతాలు నిర్వహించారు . అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .




# భద్రాద్రి వాసి బుడగం మంజులదేవికు డాక్టరేట్

**-వెల్లువెత్తిన అభినందనలు వెల్లువ**

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం వాసికి అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, భద్రాచలం వాసి బుడగం శ్రీనివాస్ సతీమణి మంజులదేవికుకాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా పొందింది. డాక్టరేట్ పట్టాను ఆచార్య నరసింహాచారి ప్రధానం చేశారు. వివరాలలోకి వెళితే ... సాహిత అకాడమీ అవార్డు విన్నింగ్ నోవెల్స్ ఎతిమెటిక్ స్టడీ ఆఫ్ సెలెక్ట్ ఇంగ్లీష్ నొవెల్స్" అనే అంశంపై లోతైన పరిశోధన పూర్తిచేసి పరిశోధన తీతీస్ సమర్పించిన ఆంగ్ల విభాగ పరిశోధకురాలు బుడగం మంజుల దేవికి కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య నరసింహచారి డాక్టోరేట్ ప్రధానం చేశారు. పరిశోధకురాలు డాక్టర్ బి. మంజులాదేవి పరిశోధన ఆధారంగా లింగ అణచివేత, పేదరికం, సామాజిక స్థాయి పెరుగుదల కోసం పోరాటం, పాత విలువలతో కొత్త విలువల మధ్య మెలుకువ వంటి అంశాలు ప్రతిబంబించటమే కాక భారతీయ సాంస్కృతిక సంక్లిష్టత, చారిత్రక సంఘటనలు, వర్గ విభజన వంటి విభిన్న అంశాలను ఈ రచనలు ప్రతిపాదించాయని, మంజుల దేవి రచనలు సాంఘిక, రాజకీయ, ఆర్థిక చారిత్రక అంశాలను అధికంగా విశ్లేషించ నున్నాయని సీనియర్ ఆచార్యులు కె. పురుషోత్తం ఈ సందర్భంగా కొనియాడారు. పురస్కార గ్రహీత బుడగం మంజుల దేవి ఏజెన్సీ ప్రాంతం భద్రాచలం



పట్టణానికి చెందిన ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుడగం శ్రీనివాస్ సతీమణి గా అందరికి సుపరిచితురాలు కావడంతో భద్రాద్రి వాసులు ప్రసంశల వర్షం కురిపిస్తున్నారు. ధీనితో పాటు కుమారుడు, కుమార్తెలని ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దడంలో తనవంతు కృషి సల్పారని, దాని ఫలితంగానే కుమారుడు రోహిత్ ఆస్ట్రేలియాలో సిగ్నల్ ఇంజనీర్‌గా రైల్వేస్‌లో ఉద్యోగం, కుమార్తే రిషిత ఇటీవలె ఉస్మానియాలో ఎంబీబీఎస్ పూర్తి చేయడం జరిగిందని పలువురు కొనియాడారు. మంజులదేవి రానున్న కాలంలో మరిన్ని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు.

## సేవాలాల్ సేన ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాలు ఆవిష్కరణ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం మండల కేంద్రంలో సుందరయ్య నగర్ కాలనీలో సేవాలాల్ సేన సంఘ భద్రాచలం మండల అధ్యక్షుడు బోడ వీరేందర్ నాయక్ అధ్యక్షతన గురువారం సమావేశం జరిగింది. సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ చేతుల మీదుగా ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధరవత్ సురేష్ నాయక్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో మొదటి విడతగా నిర్వహించే ప్రజా రగ్ జోళ్ యాత్ర తొమ్మిది జిల్లాలలో చేపట్టడం జరిగిందని, అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం సేవాఘడ్ సేవాలాల్ మహారాజ్ మందిరం నుండి డిసెంబర్ 8వ తారీఖున మొదలుకానుందని తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న చుట్టుపక్కల తండాల నుండి లంబాడి వాసులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా కోరారు. అనంతరం యాత్ర యొక్క ఉదేశ్యాన్ని, దానిలోని అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల ప్రధాన కార్యదర్శి భూక్య కిషన్ నాయక్, భుక్య రమేష్, బానోత్ శంకర్, భూక్య రవి, వాంకుడోత్ తవు, వాంకుడోత్ ప్రతాప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ కవచాలంకరణలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

**-కన్నులపండువగా రామయ్య కళ్యాణం**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో స్వామి వారికి శుక్రవారం స్వర్ణ కవ చాలతో దర్శనం ఇచ్చారు. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వర్ణకవచాలను ధరింపజేశారు. స్వామి వారి ఉత్సవమూర్తులను పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోాత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనాలతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# ఐదు పంచాయతీల పంచాయితీ తేలేది ఎన్నడు ..?

**-ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ అయినా తెగని పంచాయితీ**

**-బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడిగా కొండ చరణ్ నియామకం**

**-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం భద్రాచలం అభివృద్ధికి ఐదు పంచాయతీల సమస్య పరిష్కారం కాకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమంలో భాగంగా గురువారం సుభాష్ నగర్ కాలనీ లో పర్యటించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లిన ఐదు పంచాయతీలను తిరిగి



తెలంగాణలోని భద్రాచలంలో కలపాలని భద్రాచలం ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ అయినా విలీన పంచాయితీల సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని విమర్శించారు. పట్టణంలో సేకరించిన చెత్తను డంపు చేసేందుకు డంపింగ్ యార్డ్ లేకపోవడంతో కరకట్ట దగ్గర గోదావరి ఒడ్డున చెత్తను డంపు చేయాల్సి న దుస్థితి ఏర్పడిందన్నారు. తెలంగాణ ప్రాంతం కోసం ఎటపాకలో ఏర్పాటుచేసిన జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ఆంధ్ర ప్రదేశ్ పరిధిలోకి వెళ్లడంతో ఈ ప్రాంత వాసులకు పాలిటెక్నిక్ చదువు దూరమైందన్నారు. ఈ ఐదు మండలాల సమస్య పరిష్కారం అయితే తప్ప భద్రాచలం అభివృద్ధి సాధ్యమయ్యేలా లేదని, భద్రాద్రి దేవాలయానికి చెందిన 900 ఎకరాల భూములు ఆంధ్రలో కలవడంతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. భద్రాచలంలో విస్తీర్ణం లేకపోవడంతో ఇండ్లలోని చెత్తను కూడా బయట వేసుకోలేని సమస్య ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి వరదలు వచ్చినప్పుడు మాత్రమే ప్రభుత్వాలకు భద్రాచలం గుర్తుకు వస్తుందని వరదల సమయంలో హామీలు ఇచ్చి మర్చిపోవడం పరిపాటిగా మారిందని విమర్శించారు. వరద ముంపు నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కరకట్ట ఎత్తును పెంచాలని, దక్షిణ అయోధ్యగా పేరు గాంచిన భద్రాచలం ఆలయానికి 11 ఏళ్ళుగా కమిటీ నియమించక పోవడంతో అభివృద్ధి కుంటుపడిందని, వెంటనే ప్రభుత్వం స్పందించి ఆలయ కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడిగా కొండ చరణ్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్, జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, స్టాలిన్, వినోద్, కొప్పుల నారాయణ, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల సమస్యలపై ప్రజాభవన్‌లో వినతిపత్రం అందజేత

**-తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ప్రజాభవన్ ఇంచార్జ్ చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేత**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని కే. జిన్నెలగూడెం రెవెన్యూ గ్రామ పరిధిలో కొంతమందికి పోడుభూముల పట్టాలు అందలేదని శుక్రవారం హైద్రాబాద్‌లోని మహత్మ జ్యోతిభాపూలే ప్రజాభవన్‌లో కొందరు గిరిజన రైతులు వినతిపత్రాన్ని సమర్పించారు. తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ ప్రజాభవన్ ఇంచార్జ్ చిన్నారెడ్డికి పోడుభూముల సమస్యలపై రైతులు వినతిపత్రాన్ని అందించారు. దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కే. జిన్నెలగూడెం గ్రామానికి చెందిన సుమారు 20 మంది రైతులు హైద్రాబాద్‌లోని ప్రజాభవన్‌లో పోడు భూముల సమస్యపై




చిన్నారెడ్డిని కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా భద్రాచలం ఏజెన్సీ దుమ్ముగూడెంలోని కే. జిన్నెలగూడెం రెవెన్యూ గ్రామ పరిధిలో పోడు కొట్టుకుని జీవనాధారంగా జీవిస్తున్నామని, అట్టి భూములకు అటవీ అధికారులు సర్వే చేసి క్లైమ్ నెంబర్‌లు ఇచ్చారని, గ్రామంలో 260 మంది రైతులు పోడు వ్యవసాయం చేసుకుంటుంటే అందులో 240 మందికి పోడు పట్టాలు వచ్చాయని, మిగిలిన 20 మందికి సర్వే చేసి క్లైమ్ నెంబర్‌లు ఇచ్చినా ఇంతవరకు పోడు పట్టాలు అందలేదని, చిన్నారెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళారు. కొంతమంది గ్రామస్తులకు సర్వే సమయంలో వారి పేర్లు కూడా లేవని, వాటిపై కూడా తగు విచారణ చేసి తమకు పట్టాలు అందించాలని రైతులు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ప్రజాభవన్ ఇంచార్జ్ చిన్నారెడ్డి భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కు ఆ ధరఖాస్తును ఫార్వార్డ్ చేస్తూ పోడు భూమి పట్టాల సమస్యలపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని, పట్టాలు రాని రైతులకు త్వరిత గతిన పట్టాలు అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కే. జిన్నెలగూడెం గ్రామరైతులు ఎస్. నాగయ్య, పెంటయ్య, శ్యామలరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు

## - త్రీటౌన్ పరిధిలోని కూలీలైన్‌లైన్‌లో కమ్యూనిటీ కనెక్టు ప్రోగ్రాం

కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఈరోజు కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూలీ లైన్ లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 250 ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 16 వాహనాలను సీజ్ చేయడం జరిగింది.అదే విధంగా 11 వాహనాలకు 2400/ రూపాయల జరిమానా



విధించడం జరిగింది.ఇద్దరు బెల్ట్ షాపు నిర్వాహకుల నుండి సుమారుగా 14,000/ ల రూపాయల మద్యం బాటిలను సీజ్ చేయడం జరిగింది. అనంతరం కూలీ లైన్ కాలనీ వాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పలు సూచనలు చేశారు. చట్ట వ్యతిరేక మరియు సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ



దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా, జూదం, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.ఇట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రారంభమైన రాష్ట్ర ఫుట్బాల్ జట్టు శిక్షణా శిబిరం



కొత్తగూడెం టౌన్, నవంబర్ 22 - ప్రభాతవార్త:

జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్ర ఫుట్బాల్ జట్టుకు శిక్షణా శిబిరం గురువారం నుంచి ప్రారంభం అయింది . ఈ శిక్షణా శిబిరానికి రాష్ట్ర నలుమూలల నుంచి ఎంపిక చేసిన 16 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఒక ఇద్దరు ఇతర కారణాల వల్ల శుక్రవారం నాడు రానున్నారు అని జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ కుమార్ తెలిపారు. ఈ శిక్షణా శిబిరం లో మొదటి రోజు క్రీడాకారులకు శారీరక వ్యాయామం, ఫుట్బాల్ క్రీడలోని మెళుకువలను జాతీయ ఫుట్బాల్ క్రీడాకారులు గ్నౌతపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ ౖడెరెక్టర్ గా పనిచేస్తున్న బట్టు ప్రేమ్ కుమార్ వివరించారు. అనంతరం కొంత సమయం శిక్షణా శిబిరానికి వచ్చిన క్రీడాకారులను ఇరు జట్లుగా విభజించి ఆటలోని సమయానుకూలంగా వచ్చే పరిస్థితులను యేలా అధిగమించవలెను తదితర అంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణా శిబిరం లో పాల్గొనే క్రీడాకారులకు స్థానిక హోటల్లో బస ఏర్పాటు చేశారు . వారికి స్పోర్ట్స్ డైట్ ను నిర్వాహకులు అందజేశారు. ఈ శిక్షణా శిబిరంఈ నెల 25 వరకు కొనసాగనున్నది. జాతీయ స్థాయి ఫుట్బాల్ పోటీలు ఈ నెల 30 నుంచి డిసెంబర్ 7 తేదీ వరకు జమ్మూ కాశ్మీర్ లో జరుగనున్న విషయం విదితమే.

## కలెక్టర్ సహకారంతో స్పోర్ట్స్ అథారిటీ క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

కొత్తగూడెం టౌన్, నవంబర్ 22 - ప్రభాతవార్త:



కలెక్టర్ సహకారంతో స్పోర్ట్స్ అథారిటీ క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని డీవైఎస్‌వో ఎం వరందామరెడ్డి అన్నారు. వచ్చేనెల 2 తేదీ నుంచి 7వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లాకు చెందిన ఆర్.గీత హర్షిణి ఎంపికయ్యారు. ఇటీవల మహబూబ్ నగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో అండర్17 బాలికల విభాగంలో పాల్గొని పలువురు క్రీడాకారినీ లతో తలపడి అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని గెలుపొంది జాతీయ పోటీలకు అర్హత సాధించారు. గీతా హర్షిని జాతీయ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఈరోజు జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, పి కాశీ హుస్సేన్, ఫిజికల్ డైరెక్టర్ రెజ్లింగ్ కోచ్ రవి ఆధ్వర్యంలో జిల్లా క్రీడాధికారి ఎం పరంధామ రెడ్డి గారిని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది జాతీయ రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన గీత హర్షిని నీ డి.వై.యస్.ఓ పరందామరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ , జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి శ్రీ నరేష్ ,ఫిజికల్ డైరెక్టర్ రెజ్లింగ్ కోచ్ శ్రీ రవి ఆఫీసు సిబ్బంది తిరుమల రావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## నేడు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం: జీఎం శాలెంరాజు

రుద్రంపూర్, నవంబర్ 22 - ప్రభాతవార్త:



ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అన్ని ఏరియాలలో ఉన్న సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఆయుర్వేద వైద్య వైద్య శిబిరాలను నిర్వహిస్తుంది. "మాత రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద" హైదరాబాద్ సౌజన్యంతో కొత్తగూడెం ఏరియాలో ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని శనివారం ఉదయం: 9.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు రుద్రంపూర్ సేవా సెంటర్ నందు ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడునని కొత్తగూడెం జనరల్ మేనేజర్, ఎం.షాలెం రాజు ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాదుకు చెందిన డాక్టర్ విశ్వనాథ మహర్షి ఈ ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు నిర్వహించబడనని, డాక్టర్ ఉచిత వైద్య పరీక్ష నిర్వహించి తగిన ఆయుర్వేద మందులను ఎటువంటి లాభపక్ష లేకుండా తగు మూల్యంతో ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు.

## కొత్తగూడెం సిఈఆర్ క్లబ్ నందు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

కొత్తగూడెం, నవంబర్ 22 - ప్రభాతవార్త:



మాత రిసర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద హైదారాబాద్ సౌజన్యం తో కార్పొరేట్ ఏరియాలో ఉచిత ఆయుర్వేద శిభిరాన్ని శనివారము మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు కొత్తగూడెం సిఈఆర్ నందు నిర్వహించబడునని జిఎం (పర్సనల్) వెల్ఫేర్ ఆర్‌సి కె.శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ కు చెందిన డా. విశ్వనాథ మహర్షి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి తగిన ఆయుర్వేద మందులను ఎటువంటి లాభాపేక్ష లేకుండా తగు మూల్యం తో ఇవ్వటం జరుగుతుంది అని తెలియజేశారు. డెంగ్యూ, వైరల్ ఫీవర్, బిపి, మధుమేహం, చర్మ వ్యాధులు, క్యాన్సర్, ఎయిడ్స్, మరియు దీర్ఘకాలిక వ్యాధులన్నింటి నుండి ఎలా కాపాడుకోవాలో మరియు పాటించవలసిన పద్ధతులు, సూచనలు, సలహాలు ఇవ్వనున్నారని తెలియజేసారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చుంచుపల్లి, నవంబర్ 22 - ప్రభాతవార్త:

శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు బృందావనం సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని ఏఈ జి.లక్ష్మీనరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యానగర్, నందాతండా, హౌసింగ్ బోర్డు, రాందాస్ తండా, చుంచుపల్లి తండా, ఎన్‌కే నగర్, బదావత్ తండా, బాబూక్యాంప్, సర్వారం, కోయగూడెం, రాములు తండా పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను రద్దు చేయాలి

అళ్లపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరుతూ నవంబర్ 26న చలో కలెక్టరేట్ ద. ం ా ౕ ౕ ం విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా నాయకులు రేసు ఎల్లయ్య బట్టు సురేష్ లు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గతంలో రైతంగానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను, కార్మిక హక్కులను హరించే విధంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని వారన్నారు. కేంద్రపాలకుల కార్పొరేట్ అనుకూలంగా ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొని నష్టపోతున్నారని ఆరోపించారు.రైతులు పండిస్తున్న అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సిపారులు మేరకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 అదనంగా జోడించి అమలు చేయాలని వారు అన్నారు. ఇదే కాకుండా రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్న మోడీ ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 2024 2025 సంవత్సరానికి 5. 35 పెంచి వారికి క్వింటాకు 2300 మద్దతు ధరలను నిర్ణయించిందని దీనిపై రైతులు ఆవేదన చెందుతున్నారని పంటల పెట్టుబడులు ఖర్చుకు అదనంగా 50 కలిపి మద్దతు ధరలను పెంచడం లేదని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చే ముందు రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినాక రైతులందరికీ రుణమాఫీ చేయలేదని రైతులందరికీ రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఈనెల నవంబర్ 26న దేశవ్యాప్తంగా నమ నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని నవంబర్ 26నఈ నల్ల చట్టాలకు రద్దు చేయటం కోసం చలో కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని అ ఖిలపక్ష రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పత్తిని సత్యం పరమ ఇమ్మాని యెలు, రేసుసురేందర్, సుభద్ర లక్ష్మణ్, కండె రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## చలమల శ్రీనివాసరావు కి ఘనంగా నివాళులు



చంద్రుగొండ ప్రభాతవార్త

ప్రకృతి ప్రేమికుడు ఫారెస్ట్ రేంజ్ అధికారి చలమల శ్రీనివాసరావు రెండో వర్ధంతి సందర్భంగా ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. రెండు సంవత్సరాల క్రితం విధి నిర్వహణలో ఉన్న చలమల శ్రీనివాసరావును కొంతమంది వలస ఆదివాసీలు విచక్షణ రహితంగా దాడి చేయడంతో ఆయన మృతి చెందారు. ఆయన మృతి చెంది రెండు సంవత్సరాలు కావడంతో శుక్రవారం పోకులగూడె బీటు బెండలపాడు ఎర్రబోడులోని ఆయన స్మారకు స్థూపం వద్ద ఫారెస్ట్ రేంజ్ అధికారి సిహెచ్ ఎల్లయ్య ఆధ్వర్యంలో రెండో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చలమల శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మోనం పాటించారు. అనంతరం సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు చేసిన పనులను స్మరించుకొన్నారు. ఆయన సేవలు రాబోయే తరానికి గుర్తుండేలా మనమందరం పాటుపడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్, బీట్, ఆఫీసర్లు, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా సంబంధిత రిపోర్ట్ లను సకాలంలో పూర్తి చేసేలా ఎంఈవోలు చర్యలు తీసుకోవాలి....




*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 22 - ప్రభాతవార్త:*
విద్యాసంబంధిత రిపోర్టులను సకాలంలో పూర్తి చేసేలా మండల విద్యాశాఖ అదికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.



పాటిల్ సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనంద ఖని, కొత్తగూడెంలో శుక్రవారం మండల విద్యాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... విద్యా శాఖ యొక్క ప్రగతిని తెలియజేసే ప్రతీ రిపోర్ట్‌ను ఇచ్చిన గడువులో పూర్తి అయ్యేలా భాద్యత వహించి, మండలంలోని ప్రతీ పాఠశాల ప్రధానోపాధ్యాయులచే అప్డేట్ చేసే విధంగా మండల విద్యాధికారులు చూడాలని సూచించారు.ఇకముందు ప్రతీ సోమవారం మండల స్థాయిలో అన్ని రిపోర్ట్ లను అప్డేట్ చేసుకొని జిల్లా కు సబ్మిట్ చేయాలని సూచించారు.ముఖ్యంగా యూడైస్ ప్లస్ లో విద్యార్థుల వివరాలు అప్డేట్ చేయడం, పాఠశాలలో మౌళిక వసతులను పారదర్శకంగా నమోదు అయ్యేలా చూడటం వల్ల, పాఠశాలలకు ప్రభుత్వం ద్వారా రావలసిన అన్ని రకాల సదుపాయాలు సకాలంలో కల్పించబడతాయని అన్నారు.అదేవిధంగా ప్రతీ విద్యార్థికి యూడైస్ ప్లస్‌లో ఆధార్ నంబర్ ఎంటర్ చేసి, ఏపీఏఏఆర్ ఐడీ జెనరేట్ చేయాలని అన్నారు. అటెండెన్స్ ను ప్రతీ పాఠశాలలో నమోదు చేసేలా తగు చర్యలు తీసుకోవలన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ పోర్టల్‌లో యూనిఫాం డేటాను అప్డేట్ చేయాలని , పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ రిపోర్ట్ లను స్కూల్ ఎడ్యుకేషన్ పోర్టల్ అదే రోజు అప్డేట్ చేయాలి. ప్రశస్త యాప్ ద్వారా విద్యార్థులను స్క్రీనింగ్ చేసి రిపోర్ట్ అప్డేట్ చేయడం, విద్యాంజలి పోర్టల్ అన్ని పాఠశాలలను రిజిస్ట్రేషన్ చేసి అప్డేట్ చేయడము మధ్యాహ్న భోజనం లో మెనూ పాటిస్తూ, నాణ్యత కలిగిన ఆహారాన్ని విద్యార్థులకు అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలి. డిసెంబర్ 3న జరిగే ఎన్ఏఎస్ పరీక్ష విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు.ఈ విషయాలపై మండలం వారీగా రివ్యూ చేసి, ప్రతి వారం మండలం వారిగా ప్రోగ్రెస్ తనకు తెలియజేయాలని అన్నారు.ఈ రివ్యూ లో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వరచారి, ప్లానింగ్ కోఆర్డినేటర్ వి.సతీష్ కుమార్, జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ సైదులు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## 26న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

*జూలూరుపాడు, నవంబర్ 22 - ప్రభాతవార్త:*
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలు రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 26న జరుగుతున్న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గతంలో రైతాంగానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను, కార్మికుల హక్కులను హరించే విధంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని అఖిలపక్ష రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. జూలూరు పాడు లో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొని నష్టపోతున్నారని ఆరోపించారు. రైతులు పండిస్తున్న అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సిపార్సులు మేరకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నా మోడీ ప్రభుత్వంనిమ్మక నేరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 2024 ,2025 సంవత్సరానికి 5 .35 శాతం పెంచి వరి క్వింటాకు 2300 మద్దతు ధరలను నిర్ణయించిందని, రైతుల డిమాండ్ ప్రకారం పంటల పెట్టుబడి ఖర్చు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధరలను పెంచడం లేదని ఆరోపించారు. ఈ మావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ ధర్మ, సిఐటియు జిల్లా నాయకులు యాసా నరేష్, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు వల్లోజి రమేష్, టియు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎదలాపురం గోపాలరావు,తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి గడిదేశి కనకరత్నం, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా, నాయకులు ఎల్లంకి మధు, వల్లమల సామెల్, కల్తి నరసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం



*పాల్వంచ టౌన్, నవంబర్ 22 - ప్రభాతవార్త:*
పాల్వంచలో మంచి కంటి నగర్ కాలనీలో చాలా నిరుపేదలు వనమా కృష్ణ ఒక పెయింట్ షాప్ లో పని చేస్తాడు, తన భార్య కామేశ్వరికి 2021 లో క్యాన్సర్ వచ్చిందని బసవతారకం హాస్పిటల్ లో చూపించుకున్నారు. ప్రస్తుతానికి నెలకి 6000 మెడిసిన్స్ అవసరం పడుతున్నాయి. ఇది ఇలా ఉండగా ఇప్పుడు ఆమెకి అంటే కామేశ్వరికి గాల్‌బ్లాడర్‌లో రాళ్లు వచ్చినవి వాటి గురించి కూడా చాలా విపరీతమైన కడుపునొప్పితో బాధపడుతుంది, ఆరోగ్యశ్రీ కార్డు కింద హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు, వారు టెస్ట్ చేసి ఈనెల 26వ తారీఖు నాడు హాస్పిటల్ కి వస్తే ఆపరేషన్ చేస్తాము అని చెప్పారు, కానీ రావడానికి వెళ్లడానికి అక్కడ మందులు కొనడానికి డబ్బులు లేవు అని తమ దుస్థితిని తెలుసుకున్న పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ వెంటనే స్పందించారు. ప్రస్తుతానికి ఒక 5000 చలవాది ట్రస్ట్ నుండి ఇచ్చారు., ఇంకేమైనా అవసరం ఉంటే ఖచ్చితంగా సాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మీ, బచ్చు శ్రీనివాస్, మల్లయ్య పాల్గొన్నారు.

## 26న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి



*పాల్వంచ టౌన్, నవంబర్ 22 - ప్రభాతవార్త:*
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని వామపక్ష రైతు, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ప్రెస్ క్లబ్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు రైతు, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్ ల వలన కనీస వేతనం ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినం హక్కులు వంటి హామీలను రద్దు కాబోతున్నాయని, ఈ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక సంఘాలు కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నాయని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఏడాది నుండి పలు రైతు సంఘాలు పోరాటాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ పలు మల్టీ నేషనల్ కార్పొరేట్లతో వ్యవసాయ పరిశోధనల కోసం అనేక ఒప్పందాలు కుదుర్చుకుందినీ, ప్రభుత్వ రంగంలో ఎఫ్సీఐ సెంట్రల్ వేర్ హౌస్ కార్పొరేషన్ మార్కెట్ యార్డులను అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు అద్దెకివ్వడం సరికాదన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర పాలకులు నాలుగు లేబర్ కోడ్ లాగా మార్చి అమలు చేయటానికి పూనుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ముత్యాల విశ్వనాథం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, ఇఫ్టు జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, ప్రజాసంఘాల నాయకులు అడుసుమల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఎన్ఎంఎంఎస్ ప్రవేశ పరీక్ష

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 22 - ప్రభాతవార్త:*
నేషనల్ మీన్స్ మ్క్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) కొరకు జరిగే ప్రవేశ పరీక్షను ఈ నెల 24 వ తేదీన ఆదివారం ఉదయం 9:30 నుండి మద్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు జిల్లాలో 784 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కానున్నారు. ఈ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 4 పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ( చుంచుపల్లి, కోర్టుదగ్గర కొత్తగూడెం), సింగరేణి హైస్కూల్ (పోస్ట్ ఆఫీస్ సెంటర్, కొత్తగూడెం), సెయింట్ మేరీ హై స్కూల్ (పోస్టాఫీస్ సెంటర్, కొత్తగూడెం), ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాబుక్యాంప్, కొత్తగూడెం) ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థులు ముందురోజు పరీక్షా కేంద్రాన్ని గుర్తించాలి. పరీక్ష జరిగే విద్యార్థులు ఒక గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకావాలి. పరీక్ష నిర్వహింయ అన్ని ఏరాఎట్లు పూర్తి అయినట్లు డీఈవో తెలిపారు. అదనపు సమాచారం కోసం పరిక్షల సహాయ కమిషనర్. యస్. మాధవరావు 99890279143 ని సంప్రదించగలరు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## 26న జరిగే ధర్నాను జయప్రదం చేయాలి



*ములకలపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:*
రైతాంగ, కార్మిక, ప్రజా సమస్యల సాధనే లక్ష్యంగా ట్రేడ్ యూనియన్ పిలుపు మేరకు ఈనెల 26న నిర్వహించతలపెట్టిన కలెక్టరేట్ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చ జాయింట్ ప్లాంట్ ఫామ్ ఆఫ్‌ట్రేడ్ యూనియన్ నాయకులు కల్లూరి కిషోర్, ముదిగొండ రాంబాబు, నరాటి రమేష్‌లు కోరారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లే దేశ ప్రజలు, రైతులు, కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతుందరికి పూర్తిగా పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కార్మికులక కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పింఛను సౌకర్యం కలి ంచాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని, గృహాలకు ఉచిత విద్యుత్ 300ల యూనిట్‌లకు పెంచాలని, ఉపాధిహామీ పథకం పనిదినాలు 200ల రోజులకు పెంచాలని, రోజుకూలి రూ.600లు ఇవ్వాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపరచాలని కోరారు. రైతులకు వానాకాలం, యాసంగి పంటలను రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోతుగంటి లక్ష్మణ్, ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, నాగేశ్వరావు, సాయిబాబు, వాక్‌డోత్ వీరు తదతరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావును కలిసిన రాజుగౌడ్

*పాల్వంచ టౌన్, నవంబర్ 22 - ప్రభాతవార్త:*



ఈరోజు ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన మాజీ మంత్రి, ట్రబుల్ షూటర్, సిద్ధిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్‌రావును పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మంలోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గృహంలో కలిసి శాలువా కప్పి పూల బొకే ఇచ్చి స్వాగతం పలకడం జరిగినది . ఈ సందర్భంగా వారు జిల్లా రాజకీయాల పైన, క్షేత్ర స్థాయిలో ప్రజల ఆలోచనా సరళీ పైన, మిగతా పరిస్థితులపై ఆరా తీసుకోవడం జరిగింది.

## ప్రజాపాలన ప్రచార రథాలు ప్రారంభం

*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 22 - ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశాల మేరకు ప్రజాపాలన విజయోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం విజయవంతంగా ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించేందుకు రెండు ప్రచార రథాలను అందుబాటులోకి తెచ్చారు. శుక్రవారం వాటిని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సుజాతనగర్ మండల పరిధిలో తహసిల్దార్ శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక మండలి కళాజాత బృందాలు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఆట పాటలతో ప్రదర్శనలు ఇస్తూ ప్రజలకు వివరిస్తున్నారు..

## ట్రాఫిక్ కు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు:



మధిర నవంబర్ 22 ప్రభాతవా

మధిర పట్టణంలో ప్రధాన రహదారులపై వ్యాపార కూడళ్ల వద్ద వాహనాలను మార్పు చేసి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ ఎస్సై ఎన్.సంధ్య హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని ప్రధాన కూడళ్లలో వర్తక వ్యాపార సముదాయాల యజమానులకు, రోడ్డుపై వ్యాపారాలు చేస్తున్న వారికి ట్రాఫిక్ ఆంక్షలు కు సంబంధించి వివరించారు. ప్రతి దుకాణదారుడు వారి దుకాణానికి ఎదురుగా రోడ్డును ఆక్రమించి వస్తువులను పెట్టడం వలన కొనుగోలుకు వచ్చే ప్రజలు వారి వాహనాలను రోడ్డుపై అడ్డదిడ్డంగా నిలిపి ఉంచుతున్నారని, దీనివలన రోడ్లపై రాకపోకలు సాగించే వాహనాలకు, పాదాచారు లకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతున్నదని, దీనిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని, దీనికి వర్తక వ్యాపార వర్గాలు సహకరించాలని ఆమె కోరారు. పట్టణంలో 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నదని, దీని మేరకు ట్రాఫిక్ చర్యలతో పాటు ప్రజలు గుంపులు గుంపులుగా ఉండడం, రాత్రి పదిన్నర తర్వాత సంచరించడం చేయరాదని సూచించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలను వాహనంలో ఉంచుకోవాలని, హెల్మెట్ ధరించడం తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఇప్పటివరకు పలుమార్లు ట్రాఫిక్ సంబంధించి, మోటర్ వాహనాల చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగిందని, ఇకపై నిబంధనలు పాటించకుండా వ్యవహరించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సంధ్య తెలిపారు

## 24న మధిరలో మహిళా సదస్సు..

## మంత్రులు భట్టి, సీతక్క తుమ్మల, శ్రీధర్ బాబు

మధిర నవంబర్ 22 ప్రభాతవా

మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పథకాలలో భాగంగా స్కిల్ డెవలప్మెంట్ పై అవగాహన సదస్సును ఈ నెల 24న ఆదివారం మధిరలో నిర్వహించనున్నారు. మధిర మండల పరిధిలోని దెందుకూరు శివారు శ్రీరస్తు కళ్యాణ మండపంలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ సదస్సుకు మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో పాటు, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరు కానున్నారు. మహిళ సాధికారతే లక్ష్యంగా మహిళలను లక్షాధికారులు చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా భట్టి విక్రమార్క సారధ్యంలో మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ స్కీం పై పూర్తిస్థాయి అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు సమాచారం. ఈ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం రాష్ట్రంలోనే మదిర నియోజకవర్గాన్ని ఎంపిక చేయడం జరిగిందని తెలిసింది.

## 13మంది విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించిన యూనియన్ బ్యాంకు సిబ్బంది

ఎర్రుపాలెం, నవంబర్ 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని జమలాపురం ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివే 13మంది విద్యార్థుల పబ్లిక్ పరీక్ష ఫీజును జమలాపురం యూనియన్ బ్యాంకు మేనేజర్ డి.వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగులవంచ జ్యోతికి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తమవంతు సహాయం అందించాలనే ఉద్దేశ్యంతో పరీక్ష ఫీజు నిమిత్తం రూ.2600లను చెల్లించామని తెలిపారు. మనం చేసే సహాయం ఒక్కరితో ఆగిపోకుండా ఎంతోమందికి స్ఫూర్తి కావాలన్నారు. ప్రతి ఒక్కరిలో సహాయం చేయాలనే ఆలోచన రావాలన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో చదివే ఎంతోమంది పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని పేర్కొన్నారు. మా యూనియన్ బ్యాంకు సిబ్బంది భవిష్యత్‌లో కూడా ఇటువంటి సేవ కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఆలోచన చేశామన్నారు. విద్యార్థులకు బ్యాంకు అకౌంట్‌లు అందించామని తెలిపారు. ఇంకా ఎవరైనా అకౌంట్ కావానుకుంటే బ్యాంకుకు తమ ఆధార్‌కార్డుతో వచ్చి అకౌంట్ ఓపెన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బందికి విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు స్పెషల్ అసిస్టెంట్ కె.ముఖేష్, డిప్యూటీ మేనేజర్ ప్రదీప్‌కుమార్, క్యాషియర్ ఎల్.రవికుమార్, ఆర్డీవో సుహన్, క్లరున్న డి.బాలకృష్ణ, బ్యాంకు సిబ్బంది, పాఠశాల హెచ్ ఎం నాగులవంచ జ్యోతి, బాలకృష్ణ, లక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీ ప్రణాళిక ప్రకారం చేయాలి



బోనకల్, ప్రభాత వార్త ,

సమగ్ర కుటుంబ సర్వే నింపిన డేటా ఫారమ్ ల అప్‌డేషన్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నమ్ చందర్ , ఎంపీడీవో రూరావత్ రమాదేవి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... సర్వే వివరాల నమోదులో కంప్యూటర్ ఆపరేటర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని, చిన్న చిన్న పొరపాట్లు రాకుండా ప్రణాళిక ప్రకారం డేటా ఎంట్రీ చేయాలని సూచించారు. డేటా ఎంట్రీని ఎన్యుమరేటర్ పరిశీలించిన తర్వాతే కంప్యూటర్ ఆపరేటర్లు ఓకే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, ఉపాధ్యాయులు, ట్రైనింగ్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఆన్లైన్ ప్రక్రియను చేపట్టాలి

మధిర నవంబర్ 22 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర సామాజిక ఆర్థిక కుటుంబ సర్వే పారదర్శకంగా అప్డేట్ చేయాలని అధికారులు కోరారు. శుక్రవారం మధిర మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు ఎంపీడీవో వెంకటేశ్వర్లు మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ తదితరులు మాట్లాడుతూ, నవంబర్ 6 నుండి ప్రారంభమైన సామాజిక కుటుంబ సర్వే ప్రక్రియ ఈనెల 24 తో ముగియనున్నదని అన్నారు. ప్రతి ఇంటికి సంబంధించి నిర్దేశిత ప్రొఫార్మా మేరకు కుటుంబ సభ్యుల వివరాలను ఇన్యుమరేటర్లు సేకరించడం జరిగిందని, మధిర మండలంలో, పట్టణంలో దాదాపుగా పూర్తయిందని అన్నారు. ఏమైనా కుటుంబాల కు సంబంధించి పెండింగ్ ఉంటే రెండు రోజుల్లో పూర్తికానున్నాయని, ఆ తరువాత వారు సేకరించిన వివరాల నివేదికలను ఆన్లైన్లో ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో పొందుపరచాల్సి ఉందని, దీనికి సంబంధించి పారదర్శకమైన రీతిలో అత్యంత గోప్యత తో ఈ ప్రక్రియను బాధ్యతహితంగా పూర్తి చేయాలని ఆపరేటర్లకు వివరించారు.

## త్వరితగతిన ఆన్లైన్ ప్రక్రియను చేపట్టాలి

చింతకాని నవంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర సామాజిక ఆర్థిక కుటుంబ సర్వే త్వరితగతిన ఆన్లైన్ ప్రక్రియఅప్డేట్ చేయాలని ఖమ్మం ఆర్డీవో జి నరసింహారావుతెలిపారు మండల కేంద్రమైన చింతకానిలో శుక్రవారం సమగ్ర సర్వే ప్రక్రియను పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డీవో నరసింహారావు మాట్లాడుతూ, ఈ నెల నవంబర్ 6 నుండి ప్రారంభమైన సామాజిక కుటుంబ సర్వే ప్రక్రియ ఈనెల 24 తో ముగియనున్నదని అన్నారు. ప్రతి ఇంటికి సంబంధించి నిర్దేశిత ప్రొఫార్మా మేరకు కుటుంబ సభ్యుల వివరాలను ఇన్యుమరేటర్లు సేకరించిన ఆయన పున పరిశీలించారు మండలంలో, 26 గ్రామ పంచాయతీలలో దాదాపుగా సర్వే ప్రక్రియ పూర్తయిందని అన్నారు. ఏమైనా కుటుంబాల కు సంబంధించి పెండింగ్ ఉంటే రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆయన కోరారు ఆ తరువాత వారు సేకరించిన వివరాల నివేదికలను ఆన్లైన్లో ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో పొందుపరచాల్సి ఉందని, దీనికి సంబంధించి పారదర్శకమైన రీతిలో అత్యంత గోప్యత తో ఈ ప్రక్రియను బాధ్యతహితంగా పూర్తి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తాసిల్దార్ కూరపాటి అనంతరాజు ఆర్ ఐ సోయం రఘు ఏఎస్ఒ తదితరులు పాల్గొన్నారు




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## డీఎస్సీ 2024 ఉపాధ్యాయులకు ఫైల్స్ బహుకరించిన టిఎస్ యుటిఎఫ్

బోనకల్, ప్రభాతవార్త



,డీఎస్సీ 2024లో నూతనంగా ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన ఉపాధ్యాయులకు శుక్రవారం నాడు టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య గారి ఫైల్స్ బహుకరించడం జరిగింది. ఈ ఫైల్స్ ను జల్లా సత్యనారాయణ, శ్రీదేవి (పెద్ద బీరవల్లి పాఠశాల ఉపాధ్యాయులు) బహుకరించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథి హాజరైనమండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య గారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ తరఫునస్వాగతం పలుకుతున్నామని, ఉపాధ్యాయులకు ఏమైనా వృత్తిపరమైన సందేహాలు ఉంటే నివృత్తి చేయడంలో మండల విద్యాశాఖ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది అని హామిని ఇచ్చారు.భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర వహించాలని కోరారు. విద్యార్థులు నైతిక విలువలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సర్వీస్ అందించడంలో టీఎస్ యుటిఎఫ్ ఒక ఛాంపియన్ సంఘంగా పనిచేస్తుందని ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు యుటిఎఫ్ నాయకులుచిన్న రంగారావు, సత్యానందం, లావుడియా బంగారయ్య, పివి అప్పారావు, నూతన ఉపాధ్యాయులు హరికృష్ణ ,సురేష్, ప్రసాద్ తిరుపతిరావు, భాషా బ్రహ్మం నరేంద్రసింహా తదితరులు పాల్గొన్నారు

## వైద్యుల సూచనల మేరకే మందులను వాడాలి.

బోనకల్ ప్రభాతవార్త:



వైద్యుల సూచనల మేరకే మందులను వాడాలని మండల వైద్యాధికారి స్రవంతి కోరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు యాంటీ మైక్రోబియల్ అవేర్నెస్ వీక్ సందర్భంగా శుక్రవారం యాంటీబయోటిక్ మందుల వాడకం పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ...యాంటీబయోటిక్ మందులు కేవలం డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తో మాత్రమే వాడకం చేయాలని, యాంటీబయోటిక్ మందులు కోర్సు మొత్తం కంప్లీట్ చేయాలని,బయటకు వెళ్లి వచ్చిన తర్వాత ఏదైనా ఆహార పదార్థాలు ముట్టుకునే ముందు దగ్గిన లేదా తుమ్మిన చేతులు అడ్డుపెట్టుకున్న అనంతరము ఆ చేతులను శుభ్రంగా కడుక్కోవడం వలన వ్యాధుల బారిన తక్కువ పడి యాంటీబయోటిక్ వాడకం అవసరం పడదన్నారు. యాంటి బయోటిక్ మందులను సొంతంగా వాడరాదని, ఆంటీ బయోటిక్ మందుల అతి వాడకం దుర్వినియోగం వల్ల సాధారణ రోగ నిరోధక శక్తి దెబ్బతిని రోగాల బారిన పడుతుంటా మన్నారు. ఆంటీ బయోటిక్ రెసిస్టెన్స్ వచ్చి శరీరంలో పనిచేయవని,సాధారణ దగ్గు జలుబు లేదా వైరల్ ఇన్ఫెక్షన్లకు యాంటీబయోటిక్ వాడకం చేయకూడ దన్నారు. డాక్టర్ సలహా మేరకు యాంటీబయోటిక్లు వాడిన అనంతరం మరలా లక్షణాలు కనబడనిచో మళ్లీ అదే యాంటీబయోటిక్ వాడకూడదని,ఒకరు వాడిన యాంటీబయోటిక్లు మిగిలిపోయిన తర్వాత అదే లక్షణాలతో ఉన్న ఇతర వ్యక్తులకు మిగిలిన యాంటిబయాటిక్ లు ఇచ్చి వాడమని చెప్పకూడదన్నారు. ఇట్టి విషయాల మీద ప్రజలకు అలాగే నర్సింగ్ ట్రైనింగ్ పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వేముల స్రవంతి, సిహెచ్ఓ పి శ్రీనివాసరావు, నర్సింగ్ ఆఫీసర్స్ ఉదయ్ శ్రీ, చంద్రశేఖర్ (ఎల్ టి), ఫార్మసిస్ట్ రాదాలత, యాకూబ్ (ఎల్ టి) పాల్గొన్నారు.

# జిల్లాలో 75.15 శాతం ఇంటింటి సర్వే పూర్తి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వివరాలు సేకరించిన ఎన్యుమరేటర్**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు వెల్లడించిన కలెక్టర్**



ఖమ్మం, నవంబర్ 22, ప్రభాత వార్త

ఖమ్మం జిల్లాలో నవంబర్ 21 నాటికి 75.15 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం సర్వే ఎన్యుమరేటర్ లు ఖమ్మం కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కుటుంబ సర్వే నిర్వహించారు. సర్వే సిబ్బందికి కలెక్టర్ పూర్తిగా సహకరిస్తూ వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో హౌస్ లిస్టింగ్ చేసిన మొత్తం 5 లక్షల 67 వేల 338 ఇండ్లను సర్వే కోసం గుర్తించామని, నవంబర్ 21 నాటికి 4129 ఎన్యుమరేటర్ బ్లాక్ పరిధిలో మొత్తం 4 లక్షల 26 వేల 333 ఇండ్ల సర్వే పూర్తయిందని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఖమ్మంలో 54.96 శాతం, పాలేరులో 80.93 శాతం, మధిరలో 80.66 శాతం, వైరా లో 88.54 శాతం, సత్తుపల్లిలో 88.54 శాతం, జిల్లా వ్యాప్తంగా 75.15 శాతం సర్వే పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పెండింగ్ సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల నుంచి సేకరించిన సమాచారం పకడ్బందీగా భద్రపర్చాలని, డేటా ఎక్కడా లీక్ కాకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నాటికి బ్యాంబో క్లస్టర్ ఉత్పత్తులు ప్రారంభం

**ఉపాధి హామీ ద్వారా నాణ్యమైన బ్యాంబో నర్సరీ ప్రారంభం**

**త్వరలోనే టూరిజం హబ్‌గా మారునున్న కనకగిరిగుట్టలు**

**కలెక్టర్ జితేష్ వి పాటిల్**



చండ్రుగొండ ప్రభాతవార్త

సంవత్సరం డిసెంబర్ చివరి నాటికి బెండలపాడు బ్యాంబో క్లస్టర్ కంపెనీ (వెదురు) ఉత్పత్తులను ప్రారంభం చేసుకోబోతున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బెండలపాడు గ్రామంలో గ్రామంలో ఏర్పాటు చేసిన బ్యాంబో క్లస్టర్ కంపెనీని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ముందుగా కంపెనీ ప్రాంగణంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన బ్యాంబో (వెదురు బొంగులు) ప్లాంటేషన్ నర్సరీని ఆయన ప్రారంభించారు. అనంతరం క్లస్టర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కంపెనీకి కావాల్సిన ఎదురు, వాటి తయారు విధానం, అమ్మకాలకు సంబంధించిన విషయాలపై కంపెనీ నిర్వాహకులు, అధికారులతో చర్చించారు. అనంతరం కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ... మారుమూల అటవీ ప్రాంతంలో ఆదివాసి గిరిజనులు ఏర్పాటు చేసిన బ్యాంబో క్లస్టర్ కంపెనీ ఎందరికో ఉపాధి కల్పిస్తుందన్నారు. త్వరలోనే బ్యాంబో (ఎదురు)తో తయారు చేసిన ఉత్పత్తులను రాష్ట్రవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎదురుతో గృహపకారాలే కాకుండా టూరిజంకు కావలసిన నాచురల్ గృహాలను, ఎలాంటి కాంక్రీట్ లేకుండా కేవలం ఎదురుతో ప్రహరీ గోడలు, మత్స్యకారుల కోసం పడవలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫర్నిచర్, ఇలా అనేక ఉత్పత్తులను ఈ కంపెనీ ద్వారా చేపట్టబోతున్నామన్నారు. గిరిజనులు కూడా ఉత్పత్తుల తయారీ కోసం ఇటీవలే కేరళ, పుదుచ్చేరి, వంటి ప్రదేశాలలో సందర్శించి ఉత్పత్తుల తయారీ విధానం క్షుణ్ణంగా తెలుసుకుని రావడం జరిగిందన్నారు. అలాగే ఇక్కడే ఉన్న కనకగిరి గుట్టలో మంచి పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్నాయన్నారు. ఈ కనకగిరి గుట్టల్లో అద్భుతమైన జలపాతాలు, కాకతీయులనాటి కట్టడాలు, విలువైన ఆయుర్వేది వృక్షాలు, పెద్ద పెద్ద చెరువులు, ఈ కనకగిరి గుట్టలో కొలువై ఉన్నాయన్నారు. త్వరలోనే టూరిజం పర్యాటకుల కోసం క్లస్టర్ కంపెనీ ద్వారా కావాల్సిన వసతులను ఏర్పాటు చేయడంతో పాటు, కుటుంబంతో పాటు నైట్ హాల్టింగ్ చేసే విధంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయబోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకృతి ప్రేమికుడు ఫారెస్ట్ రేంజ్ అధికారి చలమల శ్రీనివాసరావు రెండో వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ జేడీఎం హరికృష్ణ, ప్రకృతి ఎన్విరాన్మెంట్ సీఈఓ జయశ్రీ, తహసిల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఏవో వినయ్, కంపెనీ చైర్మన్ వీసం నాగభూషణం వైస్ చైర్మన్ మల్లం కృష్ణయ్య, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాలోత్ భోజ్యా నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శానిటేషన్ ప్లానింగ్ సిద్ధం చేయాలి



ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 22 ప్రభాత వార్త

డివిజన్లలో ప్రతి శానిటేషన్ నీ శానిటేషన్ ప్లానింగ్ ఎలా చేశారు ఏమేం చేశారనేది అడిగి తెలుసుకోవడం జరిగింది. శానిటేషన్ సానిటరీ ఇన్స్పెక్టర్ డిసెంబర్ 10 తారీకు లోపు ప్లాన్ రెడీ చేసుకుని ఉండాలని రెడీ చేసిన తర్వాత ఎలా పని చేయాలి అనేది షెడ్యూల్ చేసుకోవాలని సూచించడం జరిగినది. ప్రతి సానిటరీ ఇన్స్పెక్టర్ తమకింద ఉన్నటువంటి సానిటరీ జవాన్స్ దగ్గర శానిటేషన్ ప్లాన్ ఉండేలా చూసుకోవాలని ప్రతి డివిజన్లో శుభ్రం చేయవలసిన కాలువలు రోడ్లు ఏమేమున్నాయి ఎంత పొడుగు ఉన్నాయి అనేది ఎంతమంది కార్మికులు ఏ ఏ పనికి ఉపయోగించుకుంటున్నాం అనే ఖచ్చితమైన అవగాహనతో కలిగి ఉండాలని అన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులతో మాట్లాడుతూ... కాలువలను ఎవరైతే ఆక్రమించి నిర్మాణాలు చేశారు అనేది డివిజన్ వారీగా గుర్తించి యాక్షన్ ప్లాన్ రెడీ చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించడం జరిగినది. ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ ప్రతి డివిజన్లో వీధి దీపాలు ఎక్కడెక్కడ సమస్య ఉందో గుర్తించాలని వాటర్ లీకేజీలు ఎక్కడెక్కడ ఎక్కువగా ఉన్నాయనేది గుర్తించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగినది అంతే కలవట్టు ఎక్కడెక్కడ డ్యామేజ్ ఉన్నాయి నీరు పోకుండా బ్లాక్ ఉన్నాయి అనేది గుర్తించాలని చెప్పడం జరిగినది.



# ప్రకృతిని ఆరాదించడమే వన భోజనాల ఉద్దేశం

**యాదవ వనభోజనాల కరపత్రాల పంపిణీ**

**కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు**

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 22 ప్రభాతవార్త

ఈనెల 24వ తారీఖు ఆదివారం, యాదవ కురుమ వన సమారాధన కార్యక్రమం చెరుకూరి మామిడి తోట ఖమ్మంలో జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య కురుమ, జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయి అఖిలభారత యాదవ్ మహాసభ నాయకులు పాల్గొంటారని, ఈ కార్యక్రమం లో ప్రతి కురుమ యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అఖిలభారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ముదిగొండ మండలంలో, తిరుమలాయపాలెం మండలంలో ప్రచార జాత నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ...పట్టణాలలో గ్రామాలలో నివసించే ప్రతి వ్యక్తి ఆధునిక నాగరికతకు అలవాటు పడి ప్రకృతిని ఆస్వాదించడం కరువైంది. అలాంటి ప్రకృతిని ఆరాధించడమే ఈ వనభోజనాల ప్రధాన ఉద్దేశమని, తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరూ సహపంక్తి భోజనాలు చేసి, ఒకరి క్షేమ సమాచారాలు మరొకరు అడిగి తెలుసుకుని బంధుత్వాన్ని పెంచుకొనడం జరుగుతుందని, గతంలో వనభోజనాల సందర్భంగా జరిపే యజ్ఞ యాగాదులు హోమాల వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పచ్చగా ఉండేవని, ఆ సాంప్రదాయాన్ని మన యాదవు లే ప్రారంభించడం అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొదిల సతీష్ వాక దాని కోటేశ్వరరావు, తెల్లబోయిన రమణ, తోడేటి లింగరాజు కాసు మల్లేష్,దుప్పటి రవి కురుమ,వాకధాని కన్నయ్య,కొట్టే శ్రీనివాసరావు పోతురాజు పురుషోత్తం, బట్టు బసవయ్య చిలకల రామకృష్ణ ధనియాకుల సాయి, మేగడ శ్రీనివాసరావు తండ్రి పేరు కోటయ్య మీగడ నాగరాజు వట్టి నాగేశ్వరరావు,రాగం కోటేశ్వరరావు, కనక బండి శ్రీనివాసరావు, పుచ్చకాయల రామకృష్ణ పుచ్చకాయల అప్పారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయస్వామి అన్నదానానికి విరాళం

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 22 ప్రభాతవార్త



ఖమ్మం నగరంలోని 57వ డివిజన్లో ఆంజనేయస్వామి వారి దేవాలయంలో 26112024 మంగళవారం నాడు జరుగు శ్రీ హనుమాన్ చాలీసా అన్నదాన కార్యక్రమంకు స్థానిక కార్పొరేటర్ ఎండి రఫీథ ముస్తఫా రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి గారితో 15వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు డివిజన్ నాయకులు పాల్గొన్నారు

# ట్రాన్స్ జెండర్‌లు ఆత్మ గౌరవంతో జీవించేందుకు సంపూర్ణ సహకారం





**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ట్రాన్స్ జెండర్‌లు స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసుకోవాలి**

**ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 2 చోట్ల ట్రాన్స్ జెండర్‌లచే స్త్రీ టీ స్టాల్ ఏర్పాటు**

**ట్రాన్స్ జెండర్‌లతో సమావేశమైన కలెక్టర్**

ఖమ్మం నవంబర్ 22, ప్రభాతవార్త

ట్రాన్స్ జెండర్‌లు ఆత్మగౌరవంతో జీవించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ట్రాన్స్ జెండర్ లతో సమావేశమయ్యారు. ట్రాన్స్ జెండర్ లకు ఆధార్ కార్డు జారీ, పేరు మార్పు విధానం, అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్, నూతన ఎస్.హెచ్.జి. ల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమానికి చర్యలు చేపడతామని అన్నారు. ఆధార్ కార్డులు లేనివారికి ఆధార్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. పేరు మార్చుకోవాలనుకుంటే చేయాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. రేషన్ కార్డు కోసం ట్రాన్స్ జెండర్ లు దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం నూతన రేషన్ కార్డులు మంజూరు సమయంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేకంగా ప్రభుత్వం నుండి ఎటువంటి పెన్షన్ పథకం లేదని, ఒంటరి మహిళల కోట క్రింద పెన్షన్ మంజూరుకు దరఖాస్తులు సమర్పిస్తే, మంజూరుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాల తరహాలో ట్రాన్స్ జెండర్లు సంఘాలుగా ఏర్పాటయితే వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందిస్తామని అన్నారు. ఖమ్మం నగర పరిధిలో 13 చోట్ల స్త్రీ టీ లను ఏర్పాటు చేయనున్నట్లు, వీటిలో 2 చోట్ల ట్రాన్స్ జెండర్ లకు అవకాశం కల్పిస్తామని, మరో నాలుగు ఇతర వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తామని, ట్రాన్స్ జెండర్ లు చర్చించుకుని, ఎటువంటి వ్యాపారం ప్రారంభించాలో ఆలోచించుకోవాలని కలెక్టర్ సూచించారు. ట్రాన్స్ జెండర్లకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డీఆర్డీవో ఎన్. సన్యాసయ్య, డీఆర్వో ఎం. రాజేశ్వరి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## చింతగుర్తి మాజీ సర్పంచ్ తమ్మిన్ని నాగేశ్వరరావును పరామర్శించిన రేణుక చౌదరి

రఘునాథపాలెం నవంబర్ 22 ప్రభాత వార్త

రఘునాథపాలెం మండల పరిధిలోని చింతగుర్తి మాజీ సర్పంచ్ తమిన్ని నాగేశ్వరరావును రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నాగేశ్వరావుని పరామర్శించిన వారిలో రేణుక చౌదరి వెంట మాజీ మార్కెట్ చైర్మన్ మాలకొండ రాధా కిషోర్, గిరిశాల పుల్లయ్య, కొమరయ్య మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ విధులు పక్కాగా జరిగేలా చూడాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**నిబంధనల ప్రకారం నూతన భవన నిర్మాణాల అనుమతులు జారీ**

**పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**100 శాతం లక్ష్యాల మేరకు పన్ను వసూలు పూర్తి చేయాలి**

**గ్రామ పంచాయతీల పని తీరుపై సమీక్షించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్**





ఖమ్మం, నవంబర్ 22, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీల విధులు పక్కాగా జరిగేలా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామ పంచాయతీల పనితీరుపై అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామ పంచాయతిల పరిధిలో నూతన భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేయాలని, లే ఔట్ అనుమతుల జారీ వివరాలు పక్కాగా నమోదు చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో నిర్దేశిత లక్ష్యం మేరకు 100 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో వ్యాపారస్థుల ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ జరిగేలా చూడాలని, గ్రామ పంచాయతీలలో ఉండే సెల్ టవర్ల నుంచి ఫీజు సకాలంలో వసూలు చేయాలని, నూతన సెల్ టవర్ ఏర్పాటు ప్రతిపాదనలు సకాలంలో డిస్పోస్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామ పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్య తీసుకోవాలని, మల్టీ పర్పస్ వర్కర్లకు వేతనాలు, సీసీ ఛార్జీలు, ట్రాక్టర్ లోన్ రీ పేమెంట్ అమౌంటు సకాలంలో చెల్లించాలని అన్నారు. ఉపాధి హామీ క్రింద మంజూరు చేసిన అభివృద్ధి పనులను గ్రామసభల ద్వారా ఆమోదింపజేసుకొని వెంటనే గ్రౌండ్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపిడిఓలు, ఎం.పి.ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 28 లోగా పాల శీతలీకరణ కేంద్రాలకు వాహనాల సరఫరాకు దరఖాస్తులు సమర్పించాలి

**విజయా డెయిరీ ఉప సంచాలకులు**

ఖమ్మం నవంబర్ 22, ప్రభాతవార్త

నవంబర్ 28 లోగా పాల శీతలీకరణ కేంద్రాలకు వాహనాల సరఫరాకు దరఖాస్తులు సమర్పించాలని విజయ డెయిరీ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పాల పరిధి ఉప సంచాలకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్ రవాణా కాంట్రాక్టర్ల టాటా ఏస్/మహేంద్ర గూడ్స్ /బజాజ్ ఆటో/ డీసీఎం యజమానుల నుండి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని సత్తుపల్లి కల్లూరు, కామేపల్లి, ఎర్రుపాలెం, కొత్తగూడెం, ఇల్లందు, ఖమ్మం డెయిరీ లోని పాల శీతలీకరణ కేంద్రాలు వివిధ రూట్ లలో పాలు, చల్లబరిచిన పాలు, స్టోర్ వస్తువులు హైదరాబాద్ రవాణా చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఉప సంచాలకులు తెలిపారు. దరఖాస్తు ఫారంలు ఉప సంచాలకుల కార్యాలయం, విజయ డైరీ, రోటరీ నగర్, ఖమ్మంలో లభిస్తాయని, ఇతర వివరాలకు కార్యాలయ పని వేళల్లో ఉప సంచాలకుల కార్యాలయానికి సంప్రదించాలని, ఆసక్తి గల వారు తమ దరఖాస్తులను నవంబర్ 28 సాయంత్రం ఐదు గంటల్లోపు సమర్పించాలని, ఇతర వివరాలకు 9959895460, 9121160585, 9121160552 నంబర్ల యందు సంప్రదించాలని ఉపసంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సింగరేణి హెల్త్‌క్యాంపులు విజయవంతం

**- 380మందికి వైద్యపరీక్షలు**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్22 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి సేవాసమితి, సింగరేణి వైద్యఆరోగ్యవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని తిర్లాపురం, బెన్నగూడెం గ్రామాల్లో నిర్వహించిన హెల్త్‌క్యాంపులు విజయవంతమైనట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ హెల్త్‌క్యాంపులకు 380మంది హాజరుకాగా అందరికీ వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ హెల్త్‌క్యాంపుల్లో డాక్టర్ శేషగిరిరావు, డాక్టర్ బెనర్జీలు గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామారావు, రూపశ్రీ, శ్రీకాంత్, సీతాకుమారి, దేవీ, రాధ, గ్రామస్తులు దేవకుమారి, మంగమ్మ, నాగసాయి, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్22 ః



మణుగూరు మండలంలో నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ, కులసర్వే వివరాలను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఈ ఆన్‌లైన్ ప్రక్రియను మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావులు పర్యవేక్షిస్తున్నారు. తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లీలావతి, రామారావు పాల్గొన్నారు.




## విద్యాభ్యాస పాఠశాలలో దుప్పట్ల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్22 :



మణుగూరు మండలం సంతోష్‌నగర్ విద్యాభ్యాస పాఠశాల విద్యార్థులకు శుక్రవారం భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) హెల్పింగ్ హ్యాండ్స్ సహకారంతో దుప్పట్లు, స్వెట్టర్లను అందజేశారు. బీటీపీఎస్ సీఈ బి.బిచ్చన్న చేతులమీదుగా దుప్పట్లు, స్వెట్టర్లు పంపిణీ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీటీపీఎస్ హెల్పింగ్‌హ్యాండ్స్ మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపోరాటాలు

**- సీపీఎం మణుగూరు మండల నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్22 :



కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక నిర్ణయాలపై ప్రజాపోరాటాలు నిర్వహించాలని మణుగూరు మండల సీపీఎం సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 23న మణుగూరు మండల మహాసభను నిర్వహిస్తున్నట్లు ఈ మహాసభలో ప్రజాపోరాటాల ప్రణాళికను రూపొందించి అమలుచేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభల్లో సీపీఎం శాఖా కార్యదర్శులు, క్రియాశీలక సభ్యులు, మండల కమిటీ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కొడిశాల రాములు, దామల్ల లెనిన్‌బాబు, సత్రపల్లి సాంబశివరావు, టీవీఎంవీ ప్రసాద్, నందం ఈశ్వరరావు, బొల్లం రాజు, ఉప్పుతల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకరన్న బాటలోనే..

**- మణుగూరు ఏరియా గోల్డెన్ ఫంక్షన్‌హాలులో ప్రత్యేక సమావేశం**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్22 :



ఇటీవల టీబీజీకేఎస్‌కు రాజీనామా చేసి ఐఎన్‌టీయూసీలో చేరిన వూకంటి ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో కార్మికులు, ఉద్యోగులు శుక్రవారం మణుగూరు ఏరియా గోల్డెన్ ఫంక్షన్‌హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ఏరియాలో టీబీజీకేఎస్ తరుపున ప్రభాకర్‌రావు పోటీచేసి 728ఓట్లు సాధించారు. అయినప్పటికీ కార్మికులు, కార్యకర్తల ఒత్తిడిమేరకు ఐఎన్‌టీయూసీలో చేరారు. మణుగూరు ఏరియాలో యూనియన్‌నేతగా కార్మికుల సమస్యలపై, వారి కష్టసుఖాల్లో తాను ఒకడై నిలిచేవాడు. ఆయనకు ఐఎన్‌టీయూసీలో సముచితస్థానం కల్పించకపోవడంతో కార్మికులు, ఉద్యోగులు ఆవేదనతో మరోనిర్ణయం తీసుకునేందుకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేసుకున్నట్లు తెలిసింది. కార్మికులు, కార్యకర్తలు ప్రభాకరన్న బాటలోనే నడుద్దామని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో పెద్దఎత్తున కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆన్లైన్లో పేరు నమోదు లేదు

**ప్రభుత్వ పథకాలకు దూరమవనున్న కుటుంబం**

పినపాక,ప్రభాత వార్త, నవంబర్ 22.



మండల పరిధిలోని దుగినేపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు గృహాజ్యోతి సబ్సిడీ నిమిత్తం మండల కేంద్రంలో గల ఎంపిడివో కార్యాలయానికి వెళ్లగా అధికారులు చెప్పిన మాటలకు ఆ రైతు షాక్ గురైయ్యారు. దుగినేపల్లి గ్రామానికి చెందిన బత్తుల చిన లక్ష్మీనారాయణ శుక్రవారం తన గృహా వినియోగానికి సంబంధించిన గ్యాస్ సబ్సిడీ నిమిత్తం ప్రజాపాలన దరఖాస్తు రసీదుతో మండల పరిషత్ కార్యాలయాన్ని సంప్రదించాడు. ప్రజా పాలనలో భాగంగా తాను దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు ఫారాన్ని ఆన్లైన్ లో నమోదు చేయకపోవడం వలన ఆ కుటుంబానికి సంక్షేమ పథకాలకు అర్హులు కావడం జరగదు అని సంబంధిత అధికారులు తెలపడంతో బాధిత రైతు ఆందోళన గురయ్యాడు. ప్రజాపాలన దరఖాస్తు రశీదు,ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో వివరాల కోసం తనిఖీ చేసిన అధికారులు అసలు కుటుంబ వివరాలే ఆన్లైన్ నమోదు కాలేదని తెలియపరిచారు.ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా తీసుకున్న దరఖాస్తు నింపకపోవడం వలన ఆ రైతు కుటుంబం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలకు దూరమవుతుంది. రశీదు ఇచ్చి ఆన్లైన్లో నమోదు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యమే అని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.ప్రభుత్వం నుంచి కొత్తగా ప్రజాపాలన దరఖాస్తు చేసుకునే అవకాశం వచ్చేవరకు వేచి చూడాల్సిందేనని సంబంధిత అధికారులు బాధితునికి తెలియజేసినట్లు తెలియవస్తుంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని బాధితుడు కోరుతున్నాడు.

## అంగన్‌వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

అశ్వాపురం, నవంబర్ 22, ప్రభాతవార్త.



మండలంలోని మల్లెలమడుగు అంగన్ వాడి కేంద్రం1 లో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్టర్ సూపర్ వైజర్ ధనలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె తోవిటి ప్రీతం తో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం సూపర్ వైజర్ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో తల్లిదండ్రులకు చేరువలో అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని, కేంద్రం ద్వారా చిన్నారులకు బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలుడి తల్లిదండ్రులు, మండల ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హి రాణి, ఉపాధ్యాయుడు శ్యాంసుందర్, అంగన్ వాడి టీచర్ రెడ్డి అరుణ, పేరెంట్స్ పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

అశ్వాపురం, నవంబర్ 22, ప్రభాతవార్త.



కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ పిలుపునిచ్చారు. గురువారం రాత్రి అమీర్ధ, అంబేద్కర్ నగర్, సీతారాంపురంలో అక్కినపల్లి నాగేంద్రబాబు అధ్యక్షత సిపిఐ శాఖ సమావేశా లు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మాట్లాడుతూ, పార్టీ పుట్టి వంద సంవత్సరాలై న సందర్భంగా గ్రామాల్లో సిపిఐ పార్టీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, అధికారంలో వున్నా లేకున్నా పేద ప్రజల సంక్షేమం కోసం సిపిఐ పార్టీ ఎల్లప్పుడు పనిచేస్తుందని అన్నారు. పార్టీ నిర్మాణం కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం శాఖ సమావేశంలో 11 మందితో సిపిఐ పార్టీ నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, అక్కనపల్లి నాగేంద్రబాబు, షబ్బీర్, కనితం ఉపేందర్, సప్క రాజబాబు, పోడియం బోడయ్య, సప్క పెద్ద వెంకటేశ్వర్లు, వాసం వెంకటేశ్వర్లు,సప్క మెర్ర బాబు, జోగి ఆదిలక్ష్మి,సప్కముత్తయ్య, ఊకె గంగమ్మ సిపిఐ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఝాల్కారి బాయ్ జయంతి వేడుకలు

అశ్వాపురం, నవంబర్ 22, ప్రభాతవార్త.



మాల జన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఝాల్కారి బాయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గం మాల జన సమితి నాయకులు చెట్టి సురేష్ మాట్లాడుతూ నవంబర్ 22.1830న ఆమె జన్మించారని, 1857 సిపాయిల తిరుగుబాటులో ఝాన్సీ లక్ష్మి బాయ్ తో పాటు యుద్ధంలో ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. ఆ మె దళిత బహుజన భూమిపుత్రిక అయినందున, ఆమెను స్మరించుకుంటూ జయంతి వేడుకలు మాల జన సమితి ఘనంగా నిర్వహిస్తు న్న ట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల జన సమితి సభ్యులు బత్తుల కిరణ్ మండల యూత్ అధ్యక్షుడు చెట్టి మనోజ్ కుమార్ సురేష్ ధ్రువకుమార్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేయాలి

**కార్పొరేట్ విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్**

**పార్టీ జెండా ఆవిష్కరించిన ఎంబి నర్సారెడ్డి**

**సిపిఎం మండల 9వ మహాసబ**

బూర్గంపహాడ్ ,నవంబర్ 22,ప్రభాతవార్త:

ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. బూర్గంపాడు మండలం సారపాకలోని పార్టీ కార్యాలయంలో సిపిఎం 9వ మండల మహాసభ జరిగింది. తొలు త పార్టీ కార్యాలయం నుంచి ఐటిసి ఈస్ట్ గేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణ ప్రధాన కూడల్లో ఉన్న సిపిఎం పార్టీ జెండాను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సా రెడ్డి ఆవిష్కరించారు. అదేవిధంగా సిపిఎం అమరవీరులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మహా సభకు సిపిఎం 9వ మహాసభకు సిపిఎం నాయకులు రామనాథం, సరోజినీలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాం గ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిం దని ఆయన అన్నారు. ప్రధానంగా ఆరు గ్యారం టీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఆయన ఆరోపించారు.ఈ ఆరు గ్యా రంటీలను తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాం డ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలం బిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై భవిష్యత్తులో సిపిఎం చేపట్టబోయే ఆందో ళన, ఉద్యమ కార్యక్రమాలలో ప్రజలు,సిపిఎం శ్రేణు లు భాగస్వామ్యం కావాలని ఆయన పేర్కొన్నారు.కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో వైఫల్యం చెందిందని ఆయన అన్నారు. కార్పొరేటు విధానాలకు మోడీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, పేద ప్రజలను బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సా రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఆయన ఆరోపించారు. ప్రజా వ్యతి రేక విధానాలను అవలంబిస్తున్న ఈ పాలక ప్రభుత్వాలపై సిపిఎం చేపట్టబోయే అనేక ఉద్యమాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటే శ్వర్లు, పార్టీ నాయకులు అజయ్ కుమార్, బయ్యా రాము, రాయల వెపాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.



## నల్ల చట్టాలను రద్దుచేయాలని 26న కలెక్టరేట్ ధర్నా



గుండాల, ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని ఈ నెల 26న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని ఎన్డీ మండల నాయకులు గడ్డం లాలయ్య, ఎన్డీ మాస్ లైన్ ప్రజా పంథా మండల కార్యదర్శి కొమరం శాంతయ్యలు పిలుపునిచ్చారు. శుక్రవారం గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా ప్రభుత్వం రైతాంగానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను, కార్మికుల హక్కులను హరించే విధంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల అర్థిక విధానాల వల్ల దేశ ప్రనజలు రైతులు, కార్మికులు అనేక కష్టాను ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, సామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులందరికీ రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిందని అందరికీ రుణమాఫీ చేయలేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రనతిఘటిస్తూ నవంబర్ 26న నిర్వహించతలపెట్టిన నిరసన కార్యక్రమాలను ఎస్‌కేఎం, కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించాలని పిలుపునిచ్చాయని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిలాన లనాయకులు టీయూసీఐ కోడూరి జగన్, ఇఫ్టూ యాసారపు వెంకన్న, ఈసం కృష్ణ, ఎఎస్‌పి జిల్లా నాయకులు విసి దోచ తుడుదెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కోడెం వెంకటేశ్వర్లు, ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆలోచింపచేసిన అంబేద్కర్ జీవిత చరిత్ర కళారూపం



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:
ఇల్లెందు పట్టణంలోని జేకే సింగరేణి పాఠశాల క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జీవిత చరిత్ర కళారూపం కార్యక్రమంలో ఎంతగానో ఆకట్టుకుంది. అభ్యుదయ ఆర్ట్స్ ఎకడామీ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో డా.బి.ఆర్ ఆంబేద్కర్ జీవిత చరిత్ర, ఆశయాలు, లక్ష్యాలు అనే అంశంపై కళారూపం, సంఘం శరణం గచ్ఛామి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిన్నతనంలో ఎదుర్కొన్న ఇబ్బందులను కల్లకు కట్టినట్లుగా నటించి చూపించారు. సమాజంలో, పాఠశాల స్థాయిలో అంబేద్కర్ అంటరానితనం వల్ల ఎదుర్కొన్న విషయాలను సైతం చక్కగా నటించి చూపించారు. అంబేద్కర్ చదివిన చదువులు, సాధించిన లక్ష్యాలను సైతం వివరించారు. రాజ్యాంగ వ్యవస్థాపన కోసం ఆయన చేసిన కృషిని కళారూపంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ మేనేజర్ ప్రశాంత్, డీజీయం పర్సనల్ జీవి మోహన్‌రావు, అధికారుల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్, ఎస్.సిలైజన్ అధికారి శ్రీనివాస్‌రావు, అంజిరెడ్డి, మహేశ్, సాయిస్వరూప్, గుర్తింపు సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సారయ్య, ప్రతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు అధికారులు పాల్గొన్నారు.

## టీఎస్పీఎస్సీ ఫలితాల్లో ఉద్యోగం సాధించిన సురేందర్



టేకులపల్లి, ప్రభాతవార్త:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బద్ధతండ గ్రామానికి చెందిన గుగులోత్ సురేందర్ నాయక్ టీఎస్పీస్ఎస్సీ ప్రకటించిన జూనియర్ లెక్చరర్ ఫలితాలలో మ్యాథమెటిక్స్ విభాగంలో జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించారు. ఈ మేరకు టేకులపల్లి మండలం కేంద్రంలో టిఎస్టిటిఎఫ్ వ్యవస్థాపక ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.... విద్యా పేదరికాన్ని జయించి,ఉన్నత స్థాయికి ఎదగడానికి గొప్ప ఆయుధమని అన్నారు.కృషి,పట్టుదల,క్రమశిక్షణ,నిబద్దత ఉంటే పేదరికాన్ని జయయించవచ్చని నిరూపించిన సురేందర్ నాయక్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ ప్రేమ్చంద్ నాయక్ ,సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

టేకులపల్లి, ప్రభాతవార్త:



బిజెపి కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఏడాది నుంచి పలు రైతు సంఘాలు పోరాటాలు నిర్వహిస్తున్నట్లు సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ ఉక్ల నాయక్,రైతు సంఘం జిల్లా నాయకులు గూగులోత్ రామ్ చందర్ నాయక్, మాస్ లైన్ ప్రజా ఫందా మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కందుదుల వీరన్న వివరించారు. టేకుల పల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చ రల్ రీసెర్చ్ పలు మల్టీ నేషనల్ కార్పొరేట్ల తో వ్యవసాయ పరిశోధనాల కుదుర్చుకుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని. అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు అద్దెకివ్వడం సరికాదన్నారు దేశంలో సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగా కార్మికులు లేబర్ కోడ్ లతో బానిస త్వంలోకి నెట్టబడ్డారని తెలిపారు. ఈ నాలుగు లేబర్ లను రద్దు చేయాలని. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణను నిలిపివేయాలని. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజుకు పెంచాలనిడిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్ లా వలన కనీస వేతనం. ఉద్యోగ భద్రత సామాజిక భద్రత. 8 గంటల పని దినం హక్కులు వంటి హామీలు రద్దు చేయాలన్నారు. ఈ 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని. కార్మిక సంఘాలు కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నాయని గుర్తు చేశారు. సమస్యల సాధనకు ఈనెల 26వ తేదీన కలెక్టరేట్ల ముట్టడి నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎట్టి నరసింహారావు, గుగులోత్ రామ్ చంద్ పాల్గొన్నారు.

## మున్నూరుకాపు వనసమారాధనను విజయవంతం చేద్దాం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
ఈ నెల 24 ఆదివారం నిర్వహించతలపెట్టిన మున్నూరుకాపు వనసమారాధన వనభోజనాల కార్యక్రమాన్ని మున్నూరుకాపు కులబాంధవులందరూ హాజరై విజయవంతం చేయాలని మున్నూరుకాపు నియోజకవర్గ కో-ఆర్డినేటర్, పట్టణ అధ్యక్షుడు పింగళి నరేశ్, దిండిగాల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం నిర్వహించనున్న వనసమారాధన కార్యక్రమ ఏర్పాట్లలో బాగంగా లలితాపురం మామిడితోటలో వారు ఏర్పాట్లను కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వనసమారాధన వనభోజనాల కార్యక్రమాన్ని ఎంతో అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.రోజువారీ కార్యక్రమాలతో అలసిపోతున్న తరుణంలో కార్తీక మాసంలో నిర్వహించుకుంటున్న ఈ కార్యక్రమంలో కులబాంధవులందరూ హాజరై ఆనందంగా గడపాలని కోరారు. పట్టణ, మండలంలోని



కులబాందవులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని మున్నూరుకాపుల ఐక్యతను బలాన్ని చాటిచెప్పుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలెపు ఆనంద్, కలవల సుధాకర్, పగడాల చందు, పెద్దినేని రామకృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ప్రచార రథాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



ఇల్లందు, నవంబర్ 22, ప్రభాత వార్త:
ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నార న్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయలు వరకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందన్నారు. రాబోయే కాలంలో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తామన్నారు. రైతులకు రైతు భరోసా అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని తెలిపారు. పేద ప్రజలందరికీ ఆరోగ్యశ్రీ కింద పది లక్షల వరకు వైద్యానికి అవకాశం కల్పించారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చినందుకు గాను రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్నదన్నారు.

## ఘనంగా శశిరాజ్ గౌడ్ 23వ వర్ధంతి

ఇల్లందు, నవంబర్ 22, ప్రభాతవార్త :



టిడిపి సీనియర్ నేత గోపగాని శశిరాజు గౌడ్ 23 వర్ధంతిని ఆయన అభిమానులు శుక్రవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి మాట్లాడుతూ నాడు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి ఉన్నత స్థాయికి ఎదిగిన నాయకుడు శశిరాజ్ గౌడ్ అన్నారు. 23 ఏళ్ల క్రితం మావోయిస్టు పార్టీ నాయకులు శశిరాజ్ గౌడ్ ను దారుణంగా కాల్చిచంపారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చేదోడు వాదోడుగా ఉన్న శశిరాజ్ గౌడ్ మరణం ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు అన్నారు. ప్రజా నాయకులను అకారణంగా మట్టు పెట్టడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టియుసి నాయకులు గౌస్ మొహినుద్దీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోళ్ల సూర్యం, తోట వెంకటేశ్వరరావు, గోపగాని రాజు తదితరులు ఉన్నారు.

## ఎస్సీవర్గీకరణ విజయోత్సవ సభను జయప్రదం చేయండి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



సుప్రీం కోర్టు తీర్పులో బాగంగా ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభను ఈ నెల 26న సూర్యాపేటలో నిర్వహిస్తున్నట్లు ఈ సభను విజయవతం చేయాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు, దళిత రత్న మేకల శ్యాం పిలపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పుతో ధర్మం గెలిచిందని అన్నారు. టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని నియోజకవార్గాల నుంచి భారీ ఎత్తున ఎస్సీకుల బాంధవులు, ఉపకులాల ప్రజలు పాల్గొని విజయవతం చేయాలని కోరారు.

## ఆర్టిజన్లకు యూనిఫాం కుట్టుకూలి ఇవ్వాలి

**పాల్వంచ టౌన్, నవంబర్ 22 - ప్రభాతవార్త:**



తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 142 రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.రామారావు ఆధ్వర్యంలో శుక్రవారం కేటీపీఎస్ ఏడవ దశ చీఫ్ ఇంజనీర్ పాలకుర్తి వెంకటేశ్వరరావుని కలిసి వినతి పత్రం ఇచ్చారు.గత జులై నెలలో కేటీపీఎస్ ఏడవ దశ నందు పనిచేస్తున్న ఆర్టిజన్స్ కు యూనిఫామ్ క్లాత్‌ను ఇచ్చారు. కానీ సంబంధిత కుట్టుకూలి ఇప్పటివరకు ఇవ్వలేదని మా యూనియన్ దృష్టికి వచ్చినట్టు రామారావు చెప్పారు. కావున త్వరలో ఆర్టిజన్స్ అందరికి యూనిఫామ్ కుట్టుకూలి ఇవ్వాలని అలాగే గత పది సంవత్సరాల నుండి ఓ అండ్ ఎం కార్మికులకు ఇస్తున్న యూనిఫాం కుట్టుకూలి రెండు జతలకు కేవలం రూ.360 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని, ప్రస్తుతం మార్కెట్లో టైలర్స్ రెండు జతలకు 2000 రూపాయలు వసూలు చేస్తున్నారని కావున ఆర్టిజన్స్ కు ఓ అండ్ ఎం కార్మికులకు 2000 రూపాయలు యూనిఫామ్ కుట్టుకూలి కింద ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీనివాస చారి, డి సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, బాబురావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కాలేజీని సందర్శించిన న్యాక్ బృందం

**పాల్వంచ టౌన్, నవంబర్ 22 - ప్రభాతవార్త:**



తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినిలకు సకల సౌకర్యాలతో విద్యాబోధన గావించి వారికి పై చదువులు చదవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ న్యాక్ బృందానికి తెలిపారు. శుక్రవారం నాడు పాలవంచలోని గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో పర్యటనకు వచ్చిన న్యాక్ బృందానికి ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థినిలకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలకు సంబంధించిన అంశాలను ఆయన వారికి వివరించారు. గురుకులం డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు చక్కటి మెనూతోపాటు నిష్ణాతులైన ఫ్యాకల్టీలతో విద్యాబోధన మరియు ల్యాబరేటరీ సౌకర్యం కంప్యూటర్ శిక్షణ సమయానుకూలంగా ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు విశాలమైన ఆటస్థలం, సైన్స్ ల్యాబ్ విద్యార్థినిల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థినీ విద్యార్థులు జేఈఈ నెట్ ఎంసెట్ కోచింగ్ కొరకు ప్రత్యేక తరగతులు తీసుకుంటున్నామని అలాగే ర్యాంక్ వచ్చినవారు వివిధ రాష్ట్రాలలో ఇంజనీరింగ్ డాక్టర్లుగా చదువుతున్న విద్యార్థినిలకు ఐటీడీఏ ద్వారా ఆర్థిక సహాయము అందిస్తున్నామని అన్నారు. ప్రతి నెల విద్యార్థినిల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థినిల స్టడీ పట్ల వారి యొక్క మేధాశక్తి పట్ల ఉన్న పరిజ్ఞానాన్ని తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్సీఓ గురుకులం నాగార్జున రావు, కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ మరియు న్యాక్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను సందర్శించిన న్యాయమూర్తి జి.భానుమతి

**కొత్తగూడెం లీగల్, నవంబర్ 22 - ప్రభాతవార్త:**



స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శుక్రవారం సందర్శించారు.న్యాయమూర్తి విచారణ ఖైదీల సమస్యలను మరియు వారికి కల్పిస్తున్న మౌళిక వసతులు, ఆహారం, ఆరోగ్యం తదితర అంశాలను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. మహిళా ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముద్దాయిలు శిక్ష అనంతరం జైలు నుండి బయటికి వెళ్లిన తర్వాత సత్ప్రవర్తన కలిగి ఉండి ఇతర నేరాలకు పాల్పడకుండా ఉండాలని అన్నారు. ఖైదీలు ఏదైనా కేసులలో బెయిల్ కోసం దరఖాస్తును ఇచ్చేటప్పుడు వారి ఆర్థిక పరిస్థి తులను,కేసు తీవ్రతనుబట్టిఉచితన్యాయసహాయంను అందిస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, స్పెషల్ సబ్ జైల్ సూపరిండెంట్ ఉపేందర్, న్యాయవాది మెండు రాజమల్లు, భద్రాచలం జైలు విస్టింగ్ లాయర్స్ బాసం శారద, జైలు క్లినిక్ మెంబర్స్ అడ్వకేట్స్ బండారు రమేష్, సంధ్య పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ



**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త:**

స్థానిక పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి అక్కడ పోలీస్ సిబ్బంది క్వార్టర్స్ కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిశీలించి వాటిని సత్వర పరిష్కారానికి కృషిచేయాలని, ఏమైనా సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలతో న్యాయాధికారులతో



సమన్వయం పాటిస్తూ వాటిని పరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు. సరిహద్దులో ఉన్న స్టేషన్ కావడంతో ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలని, గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను సమర్ధవంతంగా అరికట్టాలని ఆదేశించారు. అనంతరం స్టేషన్‌లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందిని వర్టికల్స్ వారీగా పని సామర్థ్యాన్ని గురించి తెలుసుకున్నారు. ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు. విధులపరంగా ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ కరుణాకర్, ఎస్పీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎస్ఐలు యయాతి రాజు, శివరామకృష్ణ, దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంయుక్త కిసాన్ మోర్చ కరపత్రం ఆవిష్కరణ



**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త:**

స్థానిక సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చ కరపత్రాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌కెఎం జాతీయ నాయకులు కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో రైతాంగం పండించిన అన్ని పంటలకు స్వామినాథన్ సిఫార్సులకు అనుగుణంగా మద్దతు ధరలను కల్పించాలని కోరారు. ఈ క్రమంలో ఎస్‌కెఎం పిలుపు మేరకు చేపట్టనున్న ఆందోళన కార క్రమాల్లో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుడితి చిరంజీవి, గోకినేపల్లి ప్రభాకర్, గన్నెన రామకృష్ణ, పండ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సత్యసాయిబాబ మందిరంలో అన్నసమారాధన

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త:**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబ జన్మదినం పురస్కరించుకొని నేడు అనగా శనివారం స్థానిక శ్రీ సత్యసాయి కల్యాణమండపంలో భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం జరుగుతుందని సేవా సమితి సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. బాబావారి 99వ పుట్టినరోజు సందర్భంగా సత్యసాయి వ్రతాలు, ప్రత్యేక పూజలు జరుగుతాయని మద్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం జరుగుతుందని కావున భక్తులు పాల్గొనాలని కోరారు.




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి




**దమ్మపేట, నవంబర్ 22 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘ నాయకులు దొడ్డ లక్ష్మినారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుందరయ్యభవన్‌లో జరిగిన సంయుక్త కిసాన్ మోర్చా మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు డిమాండ్‌ల సాధనకై ఆల్ ఇండియా అన్ని ట్రేడ్ యూనియన్, కార్మిక సంఘాలు, అన్ని రైతు సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 26న చేపడుతున్న జిల్లా కలెక్టరేట్‌ల ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు. కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఉపాధిహామీ పనిదినాలు 200ల రోజులు పెంచుతూ రోజు కూలి రూ.600లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు పిట్టల అర్జున్, కొప్పుల శ్రీనివాసరావు, సంకుపాక ధర్మ, కురసం ముత్యాలరావు, పండూరి వీరబాబు, పిల్లి నాయుడు, చెనుబోయిన బ్రహ్మయ్య, రావుల శోభన్‌బాబు, మరంపూడి శ్రీనివాసరావు, ధర్మయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ బిడ్డకు ప్రభుత్వ కొలువు

**దమ్మపేట, నవంబర్ 22 ప్రభాతవార్త:**



దమ్మపేట జిసిసిలో హమాలీగా పనిచేస్తున్న భోగిం సత్యం-రమణ దంపతుల కుమార్తె భోగిం సమ్మక్క ప్రభుత్వ కొలువు సాధించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో విజయం సాధించిన సమ్మక్క జూనియర్ లెక్చరర్ గెజిటెడ్ ఉద్యోగం సాధించింది. ఇదిలా ఉంటే అతి తక్కువ కాలంలో సమ్మక్కకు మూడు ప్రభుత్వ ఉద్యోగాలు దాసోహం అయ్యాయి. ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే ధ్యేయంగా చదివిన సమ్మక్క ముందుగా సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం, తరువాత గ్రూప్-4లో జూనియర్ అసిస్టెంట్ జిసిసిలో సాధించగా ఇప్పుడు జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించింది. దీంతో తల్లిదండ్రులు, కటుంభీకుల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే సివిల్స్ సాధించడమే తన లక్ష్యమని సమ్మక్క చెబుతుంది.

## హైదరాబాద్‌లో సిఎం సహాయ నిధి దరఖాస్తులు అందజేత

**దమ్మపేట, నవంబర్ 22 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల నుండి ముఖ్యమంత్రి సహాయ నిధికి [illegible] అందజేసిన దరఖాస్తులను శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అందజేశారు. పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో చికిత్స చేపించుకొని సహాయం కోసం వచ్చిన 64 దరఖాస్తులను ఎమ్మెల్యే జారె హైదరాబాద్‌లోని సెక్రటిరియేట్‌లో సిఎంఆర్‌ఎఫ్ విభాగ అధికారికి అందజేశారు.

## రాగిజావతో పౌష్టికాహారం పొందవచ్చు



వైరా, నవంబర్22,(ప్రభాతవార్త:

విద్యార్థినిలకు రాగిజావతో పౌష్టికాహారం లభిస్తుందని, స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినిలకు ఉచిత రాగి జావ పంపిణీ



కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, ఈ మధ్యకాలంలో కళాశాలలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం పరీక్షల్లో విద్యార్థినిలకు హిమోగ్లోబిన్ తగ్గడంతో రక్తహీనతతో బాధపడుతున్నారని తెలిసిందని, ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది విరాళాలతో ఈ రోజు నుంచి కళాశాల బాలికలకు ప్రతిరోజు రాగిజావ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సౌకర్యాన్ని కళాశాల బాలికలు ఉపయోగించుకోవాలని తెలుపుతూ విద్యార్థినుల ఆరోగ్యం దృష్ట్యా ఇళ్లల్లో కూడా పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం



వైరా, నవంబర్22,(ప్రభాతవార్త:

వైరా మండల పంచాయతీ కార్యదర్శుల సమావేశం మండల పరిషత్ కార్యాలయం నందు జరిగింది. ఈ సమావేశంలో అన్నిపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. నూతన పంచాయతీ కార్యదర్శులు కార్యవర్గం ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా వరికూటి సురేష్, గౌరవ అధ్యక్షులుగా చిట్టిపోతుల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా వేమ ప్రతిక్షేత్రరావు, కోట సునీత, ప్రధాన కార్యదర్శిగా కర్నాటి హేమలత, కోశాధికారిగా ఉబ్బన లక్ష్మణరావు, కార్యవర్గ సభ్యులుగా ఆర్.భారతి, అజయ్‌కుమార్, నిర్మల, చిన్నవెంకటరావమ్మ, రవీంద్రయాదవ్, మానస, భవాని, వి.అనూష, ప్రసాదరావు, సిహెచ్.నాగేశ్వరరావు, ఎం.కృష్ణయ్య, జి.అరుణ, శ్రీలతలను ఎన్నుకున్నారు.

## యోగా శిక్షణ తరగతులు ప్రారంభం

వైరా, నవంబర్22,(ప్రభాతవార్త:



వైరా మండలం గొల్లపూడిలో ఈ రోజు ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీ నందు వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో యోగా శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఆయుష్ డిపార్ట్మెంట్ వారిచే నూతనంగా నిర్మించబడిన యోగా శిక్షకురాలు పిప్పావతి ఆధ్వరయంలో యోగా శిక్షణ తరగతులు ప్రతిరోజు నిర్వహించబడతాయని రాజేష్ తెలిపారు. ఈ యోగా యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత, వైద్య సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పురోహిత సంఘం వన సమారాధన



కారేపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త

సింగరేణి మండల పరిధిలోని భిక్యా తండా మామిడి తోటలో శుక్రవారం విజయ విగ్నేశ్వర బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం వనసమారాధన ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సామూహిక భోజనాలు చేశారు. ఈ సందర్భంగా పురోహిత సంఘం అధ్యక్షులు కొత్తలంక కైలాస శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏర్పాటు చేసి బ్రాహ్మణుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వెలవలపల్లి సురేష్ శర్మ, గణపతిభట్ల వెంకటేశ్వర శర్మ, గణపతిభట్ల మధుసూదన శర్మ, గణపతిభట్ల లక్ష్మీనారాయణ, గోదావరి ఈశ్వర శాస్త్రి, తూమూలూరి వెంకట శాస్త్రి, కొండపల్లి శ్రీనివాస శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆణిముత్యాన్ని కోల్పోయాం: రేణుక చౌదరి



కారేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త

అనతి కాలంలోనే ఎంతో పురోగతి సాధించిన యువ శాస్త్రవేత్త అకాల మృత్యువు తో దేశం ఒక ఆణిముత్యాన్ని కోల్పోయిందని రాష్ట్ర ప్రభుత్వం ఆమె ప్రతిభకు గుర్తింపుగా తగిన గుర్తింపు ఇస్తుందని రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అన్నారు గత మూడు నెలల క్రితం వరదల్లో గల్లంతైన మృతి చెందిన యువ శాస్త్రవేత్త నూనావత్ అశ్విని, నూనావత్ మోతిలాల్ కుటుంబ సభ్యులను శుక్రవారం మండల పరిధిలోని గంగారం తండా గ్రామంలో పరామర్శించారు. మోతిలాల్, అశ్విని చిత్రపటానికి పూలమాలలు వేసి, కుటుంబ సభ్యులు నేజీ, అశోక్ లకు సానుభూతి తెలిపారు. సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేణుక చౌదరి మాట్లాడుతూ అశ్విని చదువు ప్రతి అడుగులో బంగారు పతకం సాధించిందని, అటువంటి ప్రజ్ఞాశాలి ప్రమాదవశాత్తు కోల్పోవడం కుటుంబంతోపాటు భవిష్యత్తు తరానికి తీరని లోటు అన్నారు. అశ్విని ప్రతిభకు గుర్తింపు ఇచ్చే విధంగా ఒక వ్యవసాయ పథకానికి తన పేరు పెట్టే విధంగా ప్రభుత్వానికి సిఫారసు చేస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదైతే అశ్విని కుటుంబానికి హామీ ఇచ్చారో వాటన్నింటినీ తప్పకుండా నెరవేరుస్తామని, వ్యక్తిగతంగా తాను సైతం వాటిని అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సురేందర్ మనియర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, టిపిసిసి మహిళ కార్యదర్శి గోపికొండ శ్రీదేవి, నాయకులు దారావత్ బద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, ఓం ప్రకాష్ బూబ్, కురసం సత్యనారాయణ, కడియాల సుధాకర్, రాజూరి మంజుల, భూక్య స్రవంతి, చట్టి సునీత, నునావత్ వస్రాం, భూక్యా బన్సీ లాల్, భూక్య శ్రీకాంత్, గణేష్, చిట్టిబాబు, హరిచంద్, భూక్యా శంకర్, కట్ల రంగారావు, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

### సెంట్రల్ పార్కులో మొక్కలు నాటిన జిల్లా అటవీ అధికారి

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 22 - ప్రభాతవార్త:

విధినిర్వహణలో గొత్తికోయల చేతిలో హత్యకు గురైన అటవీ అదికారి చలమల శ్రీనివాసరావు రెండవ వర్ధంతి సందర్భంగా సి ఎస్ ఆర్ సెంట్రల్ పార్కులో జిల్లా అటవీశాఖ అధికారి జి కృష్ణ గౌడ్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అటవీ రక్షణకు శ్రీనివాసరావు చేసిన కృషి మరువలేనిది అని అతని సేవలు కొనియాడినారు. ప్రతీ ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని విధులు నిర్వహించాలని, అటవీ సంపదను రక్షించేందుకు అందరూ కార్యోన్ముఖులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్లు ఆఫీసర్స్ యు కోటేశ్వరరావు బి బాబు దామోదర్ రెడ్డి సుజాత మక్సుద్, చలమల శ్రీనివాసరావు సతీమణి, కుటుంబ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రేంజ్ ఆఫీసర్ లు అందరూ కొత్తగూడెం డివిజన్ చెందిన డిఆర్ఓలు సెక్షన్ ఆఫీసర్లు బీ టు ఆఫీసర్లు మరియు మినిస్ట్రీ రి యల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## నాగమణి వైద్యానికి ఎల్ఓసి చెక్కు అందజేసిన రంజిత్..

కొణిజర్ల నవంబర్ 22 ప్రభాత వార్త :

మండల పరిధిలో గల పెద్దగోపతి గ్రామపంచాయతీలో అనంతారం గ్రామానికి చెందిన బయ్యపు నాగమణి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హాస్పిటల్లో చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం కోసం ఇబ్బందులు పడుతుండగా ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరు రంజిత్ చొరవ తీసుకొని స్థానిక,తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి దగ్గరికి వెళ్లి ప్రమాద బాధిత కుటుంబానికి సహాయం చేయాలని కోరిన కోరిన మరుక్షణమే ఖమ్మం పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయం ఇన్చార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి ఎల్ ఓ సి రెండు లక్షల 50 వేల రూపాయలు చెక్కును ఆమె కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దగోపతి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డబాబు, నున్న సత్యం మత్స్యశాఖ సెక్రెటరీ దేవరకొండ కొండలు, ఇసుకల చిరంజీవి, తడికమల్ల సుధాకర్, నక్క వెంకటి,తదితరులు ఉన్నారు.

### బీటీరోడ్డు నిర్మాణానికై రేణుకా చౌదరికి వినతి

, కొణిజర్ల నవంబర్ 22 ప్రభాత వార్త



: మండల పరిధిలో గల తుమ్మలపల్లి నుండి కొణిజర్ల పోవు రహదారికి బీటీ రోడ్డు నిర్మించాలని కేంద్ర మాజీ మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి కి మాజీ జెడ్పిటిసి సభ్యులు దొండపాటి రమేష్, మాజీ సర్పంచ్ కట్ల సత్యం, డాక్టర్ గడల శ్రీనివాసరావు ,కమతం నాగేశ్వరరావులు శుక్రవారం వినత పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుమ్మలపల్లి నుండి కొనిజర్ల పోవడానికి రహదారి అధ్వాన్నంగా తయారై ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఐదు కిలోమీటర్లు ఈ రహదారికి బీటీ రోడ్డు నిర్మించడం వల్ల తుమ్మలపెల్లి,బోడె తండా,అన్నవరం గణేశ్వరం, ధన బండ గ్రామాల ప్రజలకు సులభతర ప్రయాణ సౌకర్యం కలుగుతుందని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఇట్టి రోడ్డు కు బీటీ రోడ్డును నిర్మించడం ఉపయోగమని తుమ్మలపల్లి కమ్యూనిటీ హాల్ నుండి అంగన్వాడి స్కూల్ వరకు సిసి రోడ్డు ఐదు లక్షలు నిధులు మంజూరు చేయాలని కిన్నెర నాగేశ్వరరావు ఇంటి నుండి జడ్పీ హైస్కూల్ వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు నిధులు మంజూరుకు కృషి చేయాలని కోరినామని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



. కొణిజర్ల నవంబర్ 22 ప్రభాత వార్త :

మండల పరిధిలో గల తనికెళ్ల గ్రామానికి చెందిన బుడిగె సామ్రాజ్యం కు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి కొరకు ,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫారసుల మేరకు సామ్రాజ్యం కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రావడం జరిగింది. ఇట్టి చెక్కును యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్,సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, మండల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు,వేముల సాంబశివరావులు అందించినారు.

## చలి కాలం.. జాగ్రత్తలు పాటించాలి!!

### అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

### రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ దాడి

### పెరుగుతున్న న్యుమోనియా, అస్తమా కేసులు

సత్తుపల్లి నవంబర్ 22(ప్రభాతవార్త

చల్లటి వాతావరణంతో జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూ జ్వరం, ఆయాసం, స్వైన్‌ఫ్లూ కేసులు పెరుగుతున్నాయి. అస్తమా, సీవోపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్), అలర్జీ, న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఛెస్ట్, ఉస్మానియా, గాంధీ, ఫీవర్ ఆస్పత్రుల ఓపీ విభాగానికి వచ్చే రోగుల్లో సీజన్‌కు సంబంధించిన కేసులు పెరుగుతున్నాయి అని వైద్యులు పేర్కొంటున్నారు తేమ శాతం ..వాతావరణ మార్పులతో చల్లటి గాలులకు శరీరం తెల్లగా పొడిబారినట్లు మారిపోతోంది. పెదవులు పగిలిపోయి, ముఖం కాంతి హీనంగా మారుతోంది. అరికాళ్ల పగుళ్ల ఏర్పడుతున్నాయి. శరీరంలో తేమ శాతం తగ్గడంతో చర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు. ముఖంపై పొడిబారిపోవడం వల్ల పగుళ్ల వస్తాయని వైద్యులు వివరించారు. చేతులపై పగుల మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు. ఈ తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఇబ్బందులుంటాయని, ఇన్‌ఫెక్షన్ పెరుగుతుందని పేర్కొంటున్నారు.దగ్గు, ఆయాసం..వాతావరణం చల్లగా ఉండడంతో ప్రజలు ఖీవీయర్ అలర్జీ బ్రాంకైటిస్‌ఖి బారినపడుతున్నారు. వాతావరణం మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తోంది. దీంతో దగ్గు, ఆయాసం, గాలి పీల్చుకోవడం వంటి సమస్యలతో బాధపడే వారి సంఖ్య బాగా పెరిగింది. ఐదారు రోజుల్లో తగ్గే జబ్బు, అలర్జీలు ప్రస్తుతం వారం నుంచి రెండు వారాలు ఉంటున్నాయని వైద్యులు తెలిపారు. న్యుమోనియా, అస్తమా వంటి జబ్బులు కూడా పెరిగాయంటున్నారు.అస్తమా ఉంటే అవస్తే..అస్తమా, న్యుమోనియా, సీవోపీడీ, గుండె వ్యాధులతో బాధపడే వారికి చలికాలం కష్టమేనని వైద్యులు అంటున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా, చల్లటి ఆహారం తీసుకున్నా, ఏసీ గదుల్లో ఉన్నా అస్తమా సమస్య పెరుగుతుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తే అస్తమా, న్యుమోనియా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అస్తమా, న్యుమోనియాతో బాధపడేవారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.నీరు వేడిచేసి తాగాలి....శ్వాసకోశ, చెవి, ముక్కు, గొంతు సమస్యలున్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలి. నీరు వేడిచేసి వడపోసుకుని తాగాలి. వెచ్చని దుస్తులు ధరించాలి. శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి పానీయాలు, ఐస్‌క్రీమ్‌లు తీసుకోవద్దు. గొంతునొప్పి ఉన్న వారు ప్రతిరోజూ రెండుసార్లు వేడి చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలి. ఐదారుసార్లు చేయాలి. ఇలా ఉదయం సాయంత్రం చేస్తే గొంతు నొప్పి తగ్గే అవకాశముంది. ఫ్రిజ్‌లో పెట్టిన నీరు తాగొద్దు. వేడి ఆహారం తీసుకోవాలి. ఈఎన్‌టీ సమస్యలున్న వారు వైద్యులను సంప్రదించి వారి సలహాలు పాటించాలి.గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి..చలికాలంలో గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. బ్లాక్స్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో రక్తనాళాల్లో పగుళ్ల ఏర్పడే అవకాశం ఉండడంతో గుండె వైఫల్యం చెందే ముప్పు ఉంటుంది. కొన్నిసార్లు ఇన్‌ఫెక్షన్ల వల్ల కూడా రక్తనాళాలు రప్చర్ అవుతుంటాయి. చలి ఎక్కువగా ఉంటే వాకింగ్ చేయొద్దు. అధిక బరువు, అస్తమా, గుండె జబ్బులున్న వారు వాకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. చలికాలంలో స్మోకింగ్ చేయడం మానివేయాలి. స్మోకింగ్, విషపదార్థాల వల్ల ముప్పు ఏర్పడుతుంది. ఆల్కహాల్ తీసుకుంటే గుండె సమస్యలు వస్తాయి. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ బాధితులు అప్రమత్తంగా ఉండాలి. మధుమేహ రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దు. పొగమంచు బారిన పడకుండా ఉండడానికి మాస్కులు ధరించాలి. గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలి. చలిగాలి ఉన్న సమయంలో వృద్ధులు బయట తిరగొద్దు దని వైద్యులు తెలియజేస్తున్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి ... మరొకరికి తీవ్ర గాయాలు

జూలూరుపాడు, నవంబర్ 22 - ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి సుజాతనగర్ మండలం నాయకులగూడెం గ్రామంలో చోటుచేసుకుంది జూలూరుపాడు మండలం మాచినేని పేట తండాకు చెందిన లకావత్ నాగేశ్వరరావు (30) భార్యాభర్తలు ఇరువురు చింతల్ తండాలో కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా నాయకుల గూడెం వద్ద ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు మోటార్ సైకిల్ ఢీకొన్నాయి ఈ ప్రమాదంలో నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతిచెందగా భార్యకు తీవ్ర గాయాలయ్యాయి ఆమెను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



తల్లాడ, నవంబర్ 22, ప్రభాతవార్త

తల్లాడలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అక్కడ ఉన్న రైతులతో





మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో అన్ని వసతులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతు దగ్గుల భద్రారెడ్డి బస్తాల కొరత ఉందని చెప్పగా రెండు రోజుల్లో సమస్య పరిష్కారమవుతుందని అన్నారు. అలాగే ధాన్యం అదనంగా కాటాలు వేస్తున్నారా అని ప్రశ్నించగా రైతుల నుండి సమాధానం రాలేదు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి, తహశీల్దార్ ఏ. వనజ, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, తల్లాడ ఈఓ కృష్ణారావు, సీఓ నాగబాబు, గిర్దావర్ భాస్కర్‌తదితరులు పాల్గొన్నారు.

### ఆసుపత్రిని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్...

తల్లాడ ప్రభుత్వాసుపత్రిని అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫార్మాసిస్ట్ రాకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మందుల పంపిణీ రిజిస్టర్‌నక్రమంగా నిర్వహించాలని,నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ అవతారమెత్తిన అదనపు కలెక్టర్...

తల్లాడ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బోధనా తీరును స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ పరిశీలించారు. కొద్ది సేపు ఉపాధ్యాయ అవతారమెత్తి విద్యార్థులకు బోధించారు. ప్రాథమిక పాఠశాలలో ఓ విద్యార్థి సమాధానం చెప్పకపోవడంతో ఆమె చెప్పించి పిల్లల చేత అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారంభోజనం వడ్డిస్తున్నారా అని ప్రశ్నించి,పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సీసీఐ కేంద్రం వద్ద రైతు సంఘం ఆందోళన దళారుల కోసమా? రైతుల కోసమా?





తల్లాడ, నవంబర్ 22, ప్రభాతవార్త

సీసీఐ కొనుగోలు కేంద్రం వద్ద రైతు సంఘం నాయకులు మార్కెట్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే సీసీఐ అధికారులు తేమ శాతం ఎక్కువగా ఉందని వెనక్కి పంపిస్తున్నారని, దీంతో దూర ప్రాంతాల రైతులు దళారులకు తక్కువ రేటుకు అమ్మి దిగాలుగా వెళ్లిపోతుండగా ఆ పత్తిని దళారులు సాయంత్రం సమయంలో కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి అమ్ముకుంటున్నారని,సీసీఐ కేంద్రం ఏర్పాటు చేసింది దళారుల కోసమా,రైతుల కోసమా అని రైతు సంఘం నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి,అయినాల రామలింగేశ్వరరావు ప్రశ్నించారు. రైతులంటే సీసీఐ అధికారులకు లెక్కలేదని, దళారులకు ఇచ్చే ప్రాధాన్యత రైతులకు ఇవ్వకపోవడంతో రైతులు కూడా దళారులపైనే ఆధారపడాల్సి ఉందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సంచాలకులు పుల్లయ్య, ఏడిఏ శ్రీనివాసరెడ్డి, ఏఓ ఎండీ. తాజుద్దీన్‌లు సీసీఐ కేంద్రం వద్ద పత్తి కొనుగోళ్ళపై రా తీశారు. రైతు సంఘం నాయకులు చేసిన విజ్ఞప్తులకు వారు జిల్లా మార్కెటింగ్ అధికారులతో మాట్లాడి, రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్ర



కల్లూరు, నవంబర్ 22, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన సందర్భంగా విజయోత్సవ కళాయాత్ర ఖమ్మం జిల్లాలో కల్లూరు మండలం కల్లూరు, చెన్నూరు, పుల్లయ్య బంజరతో పాటు వివిధ గ్రామాలలో సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్ర నిర్వహిస్తున్నారు. ఆరు గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం,రైతు ఋణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్లు లోపు ఉచిత కరెంట్, ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ హాస్టళ్ళ విద్యార్థినీ విద్యార్థులకు మెస్‌ఛార్జీల పెంపు మొదలగు అంశాలపై కాళ్ళ కట్ల జాన్ టిఎస్ఎస్ కళా బృందం కళారూపాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు నలగాటి సుధాకర్, పరకాల అజయ్, మాచర్ల కృష్ణ,బంక భద్రయ్య, పిడియాల లక్ష్మయ్య, కొండ్రు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగులకు ఉచిత ఆర్టిసి బస్‌పాస్‌లు పంపిణీ



కల్లూరు, నవంబర్ 22, ప్రభాతవార్త

పెద్దకోరుకొండి మాజీ సర్పంచ్ వేము రత్నమ్మ ఆధ్వర్యంలో డాక్టర్ వేము గంగరాజు ఆర్థిక సహాయంతో పెద్దకోరుకొండి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద శుక్రవారం అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా ఆర్టిసి బస్ పాస్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులందరూ బస్‌పాస్‌లతో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో 50 శాతం రాయితీతో ప్రయాణించవచ్చని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో అర్హులైన దివ్యాంగులందరికీ తన సొంతఖర్చులతో బస్ పాస్‌లను అందజేస్తున్న డాక్టర్ వేము గంగరాజును ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంచి శాంసన్, దివ్యాంగుల గ్రామ అధ్యక్షులు వేమిరెడ్డి జానారెడ్డి, వడ్రానపు హరికృష్ణ, బెజవాడ నరసింహ, వేము మరియదాసు, బెజవాడ అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో బీబీఎం

జూలూరుపాడు, నవంబర్ 22 - ప్రభాతవార్త:

ద్విభాష బోధన పద్ధతి ప్రస్తుతం కొనసాగుతోంది అనగా గణితం మరియు ఈవీఎస్‌లో ఇంగ్లీష్, తెలుగు పేజీలతో పిల్లలకు అర్థమయ్యేలా ఉన్నవి. వీటి ఉపయోగం ఎలా ఉంది భవిష్యత్తులో ఈ విధానాన్ని కొనసాగించాలా లేదా అనే అభిప్రాయ సేకరణ కోసం విజిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైట్ లెక్చరర్ జీవీ ముత్తయ్య, జూలూరుపాడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య, ప్రాథమిక పాఠశాల జూలూరుపాడు ప్రధానోపాధ్యాయులు బి నేతాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

*ఖమ్మం రూరల్ :ప్రభాత వార్త*

:వాతావరణ పరిస్థితిలో వస్తున్న మార్పు నేపథ్యంలో హాస్టల్ లలో చదివే పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జలగంనగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీని (బాలురు) తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు అందించారా, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, త్రాగునీరు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వంటి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యాలయంలోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతం, డార్మెంటరీ



తనిఖీ చేశారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్ పరిసరాలు, ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు తాజా సరుకులు, కూరగాయలతో భోజనం అందించాలని, నిల్వ చేసిన భోజనం పదార్థాలు విద్యార్థులకు ఇవ్వవద్దని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వాతావరణంలో వస్తున్న మార్పులను గమనిస్తూ పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే



అవసరమైన చికిత్స అందజేయాలని, జింకల తండా వద్ద నూతనంగా నిర్మించే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ లో శాశ్వత సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రస్తుతం అత్యవసర వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలని, పిల్లలకు వాటర్ హీటర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జూనియర్ లెక్చరర్లు జావేద్ పాషా, ఇందిర, మహేష్, సిబ్బంది హసన్, పర్వేజ్ పాష, తదితరులు వున్నారు.

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు ఉద్యమించాలి

*నేలకొండపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:*

ఎస్సీ వర్గీకరకు వ్యతిరేకంగా మాలలు ఉద్యమించాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కోకన్వీనర్ గుమ్మడి కనకరాజు పిలుపు నిచ్చారు. బిజెపి పార్టీ పాలిత రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ ఇప్పటి వరకు ఎందుకు చేపట్టలేదో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్రమోడి, బిజెపి పార్టీ స్పస్టం చేయాలని డిమాండ్ చేసారు. డిసెంబర్ 1వ తేదీన హైదరాబాద్‌లో జరుగనున్న మాలల సింహ గర్జన మహసభను విజయవంతం చేయాలని కోరుతూ మండల మాలమహనాడు ఆధ్వర్యంలో శుక్రవారం నేలకొండపల్లి నందు కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా



గుమ్మడి కనకరాజు మాట్లాడుతూ ప్రస్తుతం చేసిన వర్గీకరణ మోడి అనుకూల వర్గీకరణగా ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో జనాభా లెక్కలు తేల్చకుండాఏవిధంగా వర్గీకరణ చేస్తారని ఆయన ప్రశ్నించారు. గత ముప్పై ఏళ్ళుగా మంద కృష్ణకు అబద్దాలు ప్రచారం చేయడం అలవాటైందని ఆయన తీవ్రంగా విమర్శించారు. డిసెంబర్ 1వ తేదీన హైదారాబాద్‌లో జరుగనున్న మాలల సింహగర్జన మహసభకు వేలాధిగా మాలలు తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ జిల్లా వ్యతిరేక పోరాట కమిటి నాయకులు మెట్టు వెంకటేశ్వర్లు, దాసరి శ్రీనివాస్, ఉండేటి కృష్ణ, నేలకొండపల్లి మండల మాల మహనాడు అధ్యక్షుడు బట్టపోతుల ప్రకాశం, మాజీ అధ్యక్షుడు బైరం సుందరరావు, మండల నాయకులు నోసిన లక్ష్మయ్య, గారపాటి అగస్టీన్, కోడిరెక్క వినోద్, దుంపల సుధాకర్, మహిళా ప్రతినిధులు లక్ష్మీ, బైరం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ విఫలమైందని డిఎంహెచ్ఓ కి ఫిర్యాదు

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 22 - ప్రభాతవార్త:*



కొత్తగూడెంలోని గణేష్ నర్సింగ్ హోమ్ లో డాక్టర్ ఎం.బసంతి చేసిన ఆపరేషన్ విఫలమై కడుపులో నుంచి దారాలు వస్తున్నాయని మేదర బస్తికి చెందిన బొమ్మోజు నాగ మహేశ్వరి శుక్రవారం సాయంత్రం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ నాయక్ కి ఫిర్యాదు చేసింది. ఈ ఏడాది జూన్ నెలలో డెలివరీ కోసం గణేష్ నర్సింగ్ హోమ్‌లో చేరిందని ఆపరేషన్ చేసిన తర్వాత నెల రోజుల నుంచి కడుపునొప్పి వస్తుందని అక్కడ గడ్డలు ఏర్పడ్డాయని డాక్టర్ బాసంతిని సంప్రదించినట్లు పేర్కొంది వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చిన అనంతరం ఒక కుట్టును కత్తిరించి ఏమీ లేదని ఇంటికి పంపించిందని పేర్కొన్నారు ఆ తర్వాత నుంచి ఆపరేషన్ చేసిన చోట రంధ్రం ఏర్పడి చీము కారణంతో పాటు రక్తాలు బయటికి దారాలు కూడా బయటకు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది ఆపరేషన్ వల్ల జరిగిన నష్టాన్ని డాక్టర్ బసంతికి వివరిస్తే నిర్లక్ష్యంగా వ్యవహరించి నాకు సంబంధం లేదంటూబుక్కాయిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొంది తగిన విచారణ నిర్వహించి న్యాయం చేయాలని వేడుకుంటూ ఫిర్యాదు అందజేసింది.

## రేపు ఉమ్మడి జిల్లాల ఈత ఎంపికలు

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 22 - ప్రభాతవార్త:*

వచ్చేనెల 7,8 తేదీల్లో భూపాలపల్లి జిల్లాలోని సింగరేణి స్విమ్మింగ్ పూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఆదివారం కొత్తగూడెం సీఈఆర్ క్లబ్ స్విమ్మింగ్ పూల్‌లో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి హనుమంతరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు 9866923395, 9908053539 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## ఉపాధిహామీ ఫైళ్లు తనిఖీ చేసిన ట్రైనీ ఐఏఎస్ మృణాల్ శ్రేష్ట



*కూసుమంచి, నవంబర్ 22 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండల ఎంపీడీవోగా మూడు వారాలపాటు వ్యవహరించనున్న ట్రైనీ ఐఏఎస్ మృణాల్ శ్రేష్ట మండలంలో నిర్వహించిన ఉపాధిహామీ పనులకు సంబంధించిన ఫైళ్లను తనిఖీ చేశారు. శుక్రవారం ఆయన మండలకేంద్రంలోని ఏపీవో కార్యాలయంలో ఎంపీడీవో, ఏపీవో, తహసీల్దార్ తదితర అధికారులతో కలిసి ఉపాధి మస్టర్లను పరిశీలించారు. అనంతరం ఏఏపీసీ పనుల చెల్లింపుల వాధానం, ఎస్ఈఈఈపీసీ సర్వే ట్రైనింగ్‌కు సంబంధించిన డేటా ఎంట్రీ ఆపరేటర్లతో మాట్లాడారు. ఉపాధికి సంబంధించి పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కరుణశ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఏపీవో అప్పారావు, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఇంటింటి సర్వే..

*కూసుమంచి, నవంబర్ 22 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండల వ్యాప్తంగా ఇంటింటి సమగ్ర సర్వే ముమ్మరంగా కొనసాగుతున్నట్లు ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలవ్యాప్తంగా 1228 కుటుంబాలను సర్వే చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు మండలం మొత్తం 20836కుటుంబాలకు 19077కుటుంబాలు సర్వే చేయడం జరిగిందని తెలిపారు. శనివారంతో మండలంలో సర్వే పూర్తవుతుందని తెలిపారు. ప్రభుత్వంనుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే డేటా మొత్తం అన్‌లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## వరి పంట అవశేషాలను రైతులు కాల్చవద్దు



*కామేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం పొన్నెకల్లు రైతు వేదికలో రైతులకు వరి కోతల అనంతరము పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియ దున్నటం వలన కలిగే ప్రయోజనాలపై ఖమ్మం సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు శుక్రవారం అవగాహన కల్పించారు. వరి కోసిన తర్వాత రైతులు వరి కొయ్య కాళ్ళను కాల్చివేయుచున్నారని ఫలితంగా పంటకు బస్తాల కొద్ది రసాయనిక ఎరువులు కుమ్మరించిన దిగబడులు రావని తెలియజేశారు. నేల ఆరోగ్యమే ప్రధానం: ఏ పంటకైన నేల ఆరోగ్యం ప్రధానం పశువులు, కోళ్లు, గొర్రెల ఎరువులు వేసి పంట అవశేషాలను కలిగి దున్నడం ప పచ్చిరొట్ట ఎరువుల వలన భూమిలో సేంద్రియ కర్బనం ఏర్పడుతుంది. సూక్ష్మజీవులు నేల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి భూమిలో సహజ సిద్ధంగా ఉండే నతజని ,భాస్వరం , పొ టాస్ వంటి పోషకాలను ఎప్పటికప్పుడు మొక్కలకు అందిస్తూ పోషకాల విడుదలకు సూక్ష్మజీవులు సహకరిస్తాయి. వాతావరణం కలుషితం: రైతులు మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వేస్తూ కొయ్య కాళ్ళ ను కాల్చేస్తుండడంతో భూమిలోని సూక్ష్మజీవులు చనిపోతున్నాయి .అవశేషాలను తగలబెట్టేటప్పుడు వాతావరణం లోని కార్బన్ డై యాక్సైడ్ కార్బన్ మోనాక్సైడ్ గా మారుతుంది దానివల్ల విపరీతమైన పొగ వెలువడి వాతావరణం కలుషితమవుతుంది. మనుషులకు శ్వాసకోస వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున రైతులు పంట అవశేషాలను కాల్చివేయకుండా భూమిలోనే కలియ దున్నుకోవాలని వ్యవసాయ శాఖ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి. తారా దేవి, వ్యవసాయ విస్తరణ అధికారి జి .ఉష ,రైతులు గింజల నరసింహారెడ్డి, బానోతు మున్నా , భానోత్ సంతునాయక్ , ధరావత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెరకు తోటలను సందర్శించిన శాస్త్రవేత్తలు



*నేలకొండపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:*

మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ పరిధిలోని రాజేశ్వరపురం, జక్కేపల్లి, కృష్ణాపురం, అనంతనగర్ గ్రామాల నందు రుద్రూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రంకు చెందిన శాస్త్రవేత్తలు శుక్రవారం సందర్శించారు. ఆయా గ్రామాలలోని చెరుకు సాగు చేస్తున్న భూములను, తోటలను క్షేత్ర పరిశీలన చేసారు. ఈ సందర్బంగా చెరకు దూరపు సాళ్ళ పద్దతిలో నాటడం, నాటిన కొత్త రకం చెరకు 18121 రకాలు, విత్తన శుద్ది చేసిన చెరకు, టిష్యూకల్చర్ విత్తన తోటలను చెరకు శాస్త్రవేత్తలు పరిశీలించారు. చెరకు సాగు చేస్తున్న రైతులకు వారు పలు సూచనలు, సలహాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ ఏవిపి కోటయ్య, ఖమ్మం అసిస్టెంట్ కేన్ కమీషనర్ రవీంద్రరావు, కేన్ డిజిఎం, చెరకు శాస్త్రవేత్తలు, రైతులు యాసా విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపేంద్ర, మునగంటి నాగేంద్ర, సుధాకర్‌రెడ్డి, ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇనాం కేంద్రాల ద్వారా కొనుగోళ్లు జరగాలి

**గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది**

**ముగ్గురు మంత్రులు ఆధిపత్యం కోసం ప్రజలను గాలికి వదిలారు**

**ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో మాజీ మంత్రి హరీష్ రావు ఘాటు విమర్శలు**



**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

సీనియర్ అధికారులను మార్కెట్లో నియమించి ఈ నామ్ కేంద్రాల ద్వారా కొనుగోళ్లు జరపాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా శుక్రవారం ఉదయం ఆయన మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్ గంగుల కమలాకర్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధు తదితరులతో కలిసి ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లోని పత్తి కొనుగోళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పత్తి రైతులతో ముఖాముఖి క్రయవిక్రయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తమ హయాంలో ఇదే మార్కెట్లో పత్తి కింటా 12 వేలకు పైగా ధారపాలకగా మిర్చి కుంట 23 వేలకు పైగా ధార పలికిందని ఇప్పుడు ఆయా పంటల ధర సగానికి పడిపోయిందని అన్నారు. ధరలు ఘోరంగా పడిపోతుంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం తీరు మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడప దాటడం లేదనే చందంగా తయారైందని ఆయన ఎద్దేవా చేశారు. రైతులకు ఇస్తానన్న రైతు బంధు ఇవ్వలేదని, వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న 12000 ఇవ్వలేదని ఇలా అన్ని అబద్ధపు మాటలు చెప్పి రేవంత్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన ఆరోపించారు. సీసీఐ కేంద్రాల వద్ద రైతులు తెచ్చిన పత్తి కొనుగోలు చేయకుండా రోజుల తరబడి రకరకాల కొర్రీలు పెడుతూ అక్కడే ఉంచుకోవడంతో రైతులు గచ్చంతరం లేక అదే పత్తిని దళారులకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. అదే దళారులు రైతులు నుంచి 6 వేలకు కొని సీసీఐ వద్ద 7500 కు విక్రయించుకొని లాభాలు గడిస్తున్నారని హరీష్ రావు అన్నారు. ..... ఆధిపత్య పూర్ లో ముగ్గురు మంత్రులు.... రైతులు గిట్టుబాటు ధరలు లభించక ఇబ్బందులు పడుతుంటే ప్రజలకు ప్రభుత్వం చేసిన హామీలు నెరవేరక సంక్షేమ పథకాలు అందక అవస్థలు పడుతుంటే పట్టించుకునే పరిస్థితిలో జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు లేరని ఆయన ఆరోపించారు. ఆ ముగ్గురు ఒకరిపై ఒకరు ఆధిపత్యం సాధించేందుకు పోటీపడుతున్నారని పరిపాలనను ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని ఆయన విమర్శించారు. వ్యవసాయ మార్కెట్లో ఈనామ్ కొనుగోలు విధానంలో కొనుగోలు జరగాలని ఇందుకోసం మార్కెట్లో సీనియర్ అధికారులను నియమించుకొని రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తమ పార్టీ డిమాండ్ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. మార్కెట్ సందర్శనలో హరీష్ రావు తో పాటు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ , మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణరావు, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, నగర బి ఆర్ఎస్ అధ్యక్షులు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీని తనిఖీ చేసిన కలెక్టర్**



**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 22, ప్రభాత వార్త**

వాతావరణ పరిస్థితిలో వస్తున్న మార్పు నేపథ్యంలో హాస్టల్ లలో చదివే పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జలగంనగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీని (బాలురు) తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు అందించారా, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, త్రాగునీరు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వంటి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యాలయం లోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతం, డార్మెంటరీ తనిఖీ చేశారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్ పరిసరాలు, ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు తాజా సరుకులు, కూరగాయలతో భోజనం అందించాలని, నిల్వ చేసిన భోజనం పదార్థాలు విద్యార్థులకు ఇవ్వవద్దని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వాతావరణంలో వస్తున్న మార్పులను గమనిస్తూ పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే అవసరమైన చికిత్స అందజేయాలని, జింకల తండా వద్ద నూతనంగా నిర్మించే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ లో శాశ్వత సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రస్తుతం అత్యవసర వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలని, పిల్లలకు వాటర్ హీటర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జూనియర్ లెక్చరర్లు జావేద్ పాషా, ఇందిర, మహేష్, సిబ్బంది హసన్, పర్వేజ్ పాష, తదితరులు వున్నారు.

## జెన్కో డైరెక్టర్లను కలిసిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్22**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం హైదరాబాద్‌లో విద్యుత్‌సౌధ నందు జెన్కో డైరెక్టర్లను కలిసి బీటీపీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. మణుగూరు, పినపాక మండలాల్లో బీటీపీఎస్ నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, కొందరికి ముందుగా నియామక పత్రాలు అందజేసి ఉద్యోగంలోకి తీసుకున్నారని మరికొందరికి ఆలస్యంగా నియామకపత్రాలు అందజేసి ఉద్యోగంలోకి తీసుకోవడం జరిగిందని తద్వారా సీనియారిటీలో నష్టం జరుగుతుందని, అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జెన్కో డైరెక్టర్ హెచ్ఆర్ అజయ్‌ను కలిసి వివరించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు.




# తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలి

**మాతృ మరణాల రివ్యూ సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కళావతి బాయి**

**ఖమ్మం నవంబర్ 22, ప్రభాతవార్త**

జిల్లాలో జరిగిన మాతృ మరణాల పై రివ్యూ సమావేశం స్థానిక ఐడిఓసి లో గల సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మాతృ మరణాలు జరగటానికి కారణాలను విశ్లేషంచారు. ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ ప్రసవిస్తూ ఏ తల్లి మరణించకూడదు, ప్రసవించిన తరువాత ఏ బిడ్డ మరణించకూడదు అనే నినాదాన్ని మనం గుర్తు పెట్టుకోవాలని, అదే ఉద్దేశ్యంతో వారికి సేవలందించాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ప్రతి క్షణం ముఖ్యమైనది దానికి తగ్గట్లు వైద్యులు, సిబ్బంది సిద్ధంగా ఉండి వారికి అందించాల్సిన చికిత్సలు వెంటనే అందించి మాతృ మరణాలు జరుగకుండా చూడాలని చెప్పారు. ఏ టైమ్ లో అయినా వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని క్షణం లేటు అయితే ప్రమాదం జరుగుతుంది, కావున నిర్లక్షయం లేకుండ నిబద్ధతతో సేవలందించి కాపాడాలని అన్నారు. మాతృ మరణాలకు కారణాలు తిరిగి పునరావృతం కాకుండా సేవలందించాలని చెప్పారు. మొత్తం (6)మరణాలు జరగగా వాటిలో సుబ్లెడ్, మామిళ్ళగూడెం, వైరా, కల్లూరు, ముస్తఫ్ఫానగర్ మరియు ఎం వి పాలెం శిబిది ఫరిధిలో గల కేసులను రివ్యూ జరిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు, డి సి ఎచ్ ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్, శివీ (లీదిబీ ) డాక్టర్ సైదులు, శివీ(దిబీ। )డాక్టర్ చందునాయక్, బిబిబీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్, ఎచ్ ఓ డి (గ్యానాకాలజీ )డాక్టర్ యామిని, నీవీబిళీ। డాక్టర్ రెహానా బేగం, డెమో సాంబశివరెడ్డి, డి ఎస్ ఓ దుర్గ మరియు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త బొగ్గుగనులు ఏర్పాటు చేయాలి

**- మంత్రి పొంగులేటి, ఎంపీ బలరాంనాయక్‌లకు ఇఫ్టూ వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్22 ః**





సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కొత్త బొగ్గుగనులు ఏర్పాటుచేయాలని, నూతన గనుల విస్తరణకు అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్‌లను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ఎస్డీ.నాసర్‌పాష, గుడిపుడి కోటేశ్వరరావు, ఎస్డీ.హుమాయున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి

## రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి

**కామేపల్లి, నవంబర్ 22, (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి శుక్రవారం పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం



తాళ్ళగూడెం గ్రామంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య నివాస గృహం వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో



సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రేణుకా చౌదరి మాట్లాడుతూ... నిత్యం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఇప్పటివరకు ప్రజలను మోసం చేస్తూ వచ్చాయని వారి మాయమాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అనంతరం మహిళలు రేణుకాచౌదరిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మానుకొండ రాధాకిషోర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ సర్పంచులు ఎల్ సునీత, అజ్మీర రాందాస్, అజ్మీర అ ర్జున్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీలబాయి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవండ్ల నాగేశ్వరరావు, దొడ్ల వేణు, నల్లమోతు వెంకటనర్సయ్య, మాలోత్ ప్రేమ్‌కుమార్, భూక్యా శ్రీరాములు, బత్తుల ఉపేందర్, నాగరాజు, మద్దిని



నర్సింహారావు, టీడీపీ జిల్లా నాయకులు తోటకూరి శివయ్య, పుచ్చకాయల అప్పారావు, పుచ్చకాయల ప్రభాకర్, భూక్యా సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా ముదిగొండ రాంబాబు



**ములకలపల్లి, నవంబర్ 22 (ప్రభాతవార్త):**

సిపిఎం మండల కార్యదర్శిగా మరోమారు ముదిగొండ రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల పరిధిలోని మాచారం గ్రామంలో సిపిఎం పార్టీ 9వ మండల మహాసభను నిర్వహించారు. ఈ మహాసభలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా తిరిగి ముదిగొండ రాంబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా కార్యదర్శివర్గ సభ్యులుగా గౌరి నాగేశ్వరరావు, పొడియం వెంకటేశ్వర్లు, మాలోత్ రావూజా, ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, పాయం అమలతో పాటు 22మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముదిగొండ రాంబాబు మాట్లాడుతూ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. పోడుభూములకు హక్కుపత్రాలు కల్పించే వరకూ ఉద్యమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకూ ప్రజలను సమీకరించి ఉద్యమాలకు సిద్ధం అవుతామని తెలిపారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై హక్కులు, చట్టాల రక్షణకై మిలిటెంట్ పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విజేతలు



**కామేపల్లి, నవంబర్ 22, (ప్రభాతవార్త):**

కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్నారు. కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జె రమ్యశ్రీ, జె ధనుష్, ఆర్ పవన్ కళ్యాణ్‌లు ప్రథమ బహుమతిని పొందారు. జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీ పరీక్షలకు పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఎంఈవో జి వెంకట్, ప్రధానోపాధ్యాయురాలు ఏ శైల, ఉపాధ్యాయులు ఎం రమణ, బాలాజీ తదితరులు శుక్రవారం హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక వారు ఇచ్చిన బహుమతులతో పాటు ప్రధానోపాధ్యాయురాలు ఏ శైల విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. అనంతరం ప్రతిభాపురస్కార సర్టిఫికెట్లు ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడి గురవయ్య మృతి

**కామేపల్లి,నవంబర్ 22, (ప్రభాతవార్త):**



కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో ఇమ్మడి గురవయ్య (87) శుక్రవారం మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల ఉపాధ్యక్షులు సామ మోహన్‌రెడ్డి, మల్లెంపాటి శ్రీనివాసరావు, కామేపల్లి సొసైటీ మాజీ అధ్యక్షులు తీర్దాల చిదంబరరావు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు మూడు కృష్ణప్రసాద్‌నాయక్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలె శ్రీను యాదవ్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోత్ గబ్బునాయక్, సూర్యతండా మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, సీపీఎం పార్టీ మండల మాజీ కార్యదర్శి బాదావత్ శ్రీను,, ఇమ్మడి వెంకన్న, నాగయ్య, కలసాని నర్సయ్య, వెంకట్, రాములు, వెంకటేశ్వర్లు, గ్రామస్థులు తీవ్ర సంతాపంను వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం గురవయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ప్రజా విజయోత్సవాలపై కళారూపాలు



**కామేపల్లి, నవంబర్ 22, (ప్రభాతవార్త):**

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల



మేరకు సమాచార పౌర సంబంధాల శాఖాధికారి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు చాపలమడుగు కోటేశ్వరరావు కళాబృందం ద్వారా శుక్రవారం కామేపల్లి గోవిందాల, ఊట్కూరు, మద్దులపల్లి గ్రామాల్లో ప్రజలకు ఆట, పాట కళారూపాల ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 19 నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు ఈ కళాజాత జిల్లాలోని అన్ని మండలాల్లో మండలానికి 6గ్రామాలు చొప్పున విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే మండల పరిధిలోని పంచాయితీలలో కళాకారులు కళారూపాల ద్వారా అవగాహన నిర్వహించారు. ప్రజలకు 6గ్యారంటీలు మహాలక్ష్మీ పథకం, ప్రజాపాలన, ప్రజావాణి, వంటగ్యాస్ సరఫరా, గృహజ్యోతి పథకం, 200ల యూనిట్లు గృహాలకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, గద్దర్ పేరిట అవార్డుల గురించి, ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, మూసి పునర్జీవం తదితర అంశాలపై గ్రామాలలో సంక్షేమ పాటలు, మిమిక్రీ, పిట్టలదొర, మ్యాజిక్ షో, చిలక జోస్యాలతో ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరిచారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, డ్వాక్రా మహిళా సంఘాలు, యూత్, రైతులు హాజరై కార్యక్రమాలను తిలకించారు. అనంతరం ఆయా కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి. ఈ కళాజాత టీంలో కళాకారులు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల టీమ్ లీడర్ చాపలమడుగు కోటేశ్వరరావు, మునగాల వెంకటరత్నం, బీరెల్లి రమణ, కొమ్ము రమేష్, బానోత్ రవి, మేడ ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళపై ముత్యాలంపాడులో అధికారుల సర్వే



**ములకలపల్లి, నవంబర్ 22 (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కోసం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మండలంలోని ముత్యాలంపాడులో శుక్రవారం అధికారులు సర్వే చేపట్టారు. గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో ఇళ్ళకోసం దరఖాస్తు చేసుకున్న ప్రాంతాల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి ఇందిరమ్మ గృహాలు ఇవ్వాలనే లక్ష్యంతో సర్వే చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రమేష్, రెవెన్యూ అధికారి గుడ్ల పుల్లారావు, ఎంపిడిఓ మహాలక్ష్మి, హౌసింగ్ డిఇ సుబ్రహ్మణ్యం, ఎంపిఓ లక్ష్మయ్య, కార్యదర్శి ఇబ్రహీం, గ్రామస్థులు మడకం రవి, శ్రీను, కుంజ రాజేష్, మడివి హరినాద్, పొడియం వెంకటకృష్ణ, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ



**ములకలపల్లి, నవంబర్ 22 (ప్రభాతవార్త):**

సొసైటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రామచంద్రాపురంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెంటర్ ఇంచార్జికి, రైతులకు పలు సూచనలు చేశారు. నాణ్యత ప్రమాణాలకు లోబడి సెంటర్‌కు ధాన్యం తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ వరుణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ మధుసూధన్, సంఘ సెక్రటరీ శ్రీనివాసరావు, డైరెక్టర్ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.